నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

02 ఆగస్టు 2025 పేజీలు : 08 శనివారం






- నేడు వెంకటాచలంలో అన్నదాత - పీఎం కిసాన్ సమ్మాన్ కార్యక్రమానికి శ్రీకారం
- కండలేరు ఎడమ కాలువ రైతులకు రేపటి నుంచి లిఫ్ట్ ద్వారా నీరు విడుదల
- పొదలకూరులో నూతన స్పౌజ్ పింఛన్ల కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

## ఏపీలో అమలవుతున్న పింఛన్ల పథకం

# దేశంలోనే రికార్డ్

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

ఏపీలో అమలవుతున్న పింఛన్ పథకం దేశ చరిత్ర లోనే ఒక రికార్డ్ అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. కొత్తగా మంజూరైన స్పౌజ్ పింఛన్ల పంపిణీకి పొదలకూరులో శ్రీకారం చుట్టారు. నెల్లూరు జిల్లాకు 5429 కొత్తగా స్పౌజ్ పింఛన్లు రాగా, సర్వేపల్లి నియోజకవర్గంలో 720 మందికి మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ.. పింఛన్ల రూపంలో ప్రతి నెలా ఒకటో తేదీ మన జిల్లాలో రూ.133.18 కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఏడాదికి రూ.1600 కోట్లను పింఛన్ల కార్యక్రమానికి ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.33 వేల కోట్లు పంపిణీ ఇప్పటికే జరుగుతుండగా, నేటి నుంచే కొత్తగా మరో 1.08 పింఛన్లు పెరిగాయన్నారు. బీహార్‌లో ఇప్పటి వరకు పింఛన్‌గా రూ.400 ఇస్తుండగా, ఎన్నికల నేపథ్యంలో ఇప్పుడు రూ.1100 పెంచారన్నారు. హైదరాబాద్ వంటి మహానగరం, ఐటీ కంపెనీలు, ఆదాయం ఉన్న తెలంగాణ రాష్ట్రంలో నూ ఇస్తున్న పింఛన్ రూ.2500 మాత్రమే అన్నారు. చాలా రాష్ట్రాలు రూ.1000 లోపు మాత్రమే పింఛన్‌గా ఇస్తున్నా యన్నారు. వైసీపీ పాలనలో పింఛన్‌ను రూ.2 వేలు నుం చి రూ.3 వేలు పెంచేందుకు -2లో..

వైఎస్ జగన్‌ను అడ్డుకునేందుకు

## ఇంతగా దిగజారిపోవాలా ?

- రోడ్లను తవ్వి, బారికేడ్లను అడ్డం పెట్టి ఆటంకాలు
- జగన్‌ను కలవనివ్వకుండా అడ్డుకోగలరా ?
- నోటీసులు, కేసులతో అభిమానులను నిలువరించగలరా
- లాఠీచార్జ్‌తో భయభ్రాంతులకు గురి చేసే యత్నం
- ఎన్ని కుట్రలు చేసినా వైఎస్ జగన్‌ను ఆపలేరు
- స్పష్టం చేసిన మాజీ మంత్రి అనిల్ యాదవ్




03 పేజీలో

మెట్టప్రాంత నిరుద్యోగ యువతకు

# ఉద్యోగాల కల్పనే లక్ష్యం

**ఆత్మకూరు, మేజర్‌నూస్ :**

మెట్టప్రాంత నిరుద్యోగ యువతకు మంచి భవిష్యత్‌ను అందించి, ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి బాటలు వేయడమే లక్ష్యంగా మెగా జాబ్‌మేళా నిర్వహించామని రాష్ట్ర దేవా దాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆత్మ కూరు ఆంధ్రా ఇంజనీరింగ్ కళాశాలలో మంత్రి ఆనం సారథ్యంలో మెగా జాబ్‌మేళాను అట్టహాసంగా నిర్వహించారు. తొలుత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డి, కలెక్టర్ ఆనంద్ జ్యోతి ప్రజ్వలనతో జాబ్‌మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. కంపెనీల చుట్టూ తిరగడం కాకుండా, కంపెనీలే మన ముందుకొచ్చి ఉద్యోగాలిచ్చేలా మెగా జాబ్‌మేళాకు శ్రీకారం చుట్టామని, ఇంతటి గొప్ప సువర్ణ అవకాశా న్ని నిరుద్యోగ యువత అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇంతపెద్ద జాబ్‌మేళా గతంలో ఎప్పుడూ జరగలేదని, -మిగతా 2లో

- పెద్దపెద్ద కంపెనీలే మన ముందుకొచ్చాయి
- యువత అందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- ఆత్మకూరులో మెగా జాబ్‌మేళాను ప్రారంభించిన మంత్రి ఆనం, గుండ్రా సతీష్‌రెడ్డి, కలెక్టర్ ఆనంద్



ప్రజా సంక్షేమమే..

# ప్రభుత్వ ధ్యేయం



- 1వ తేదీ వస్తే.. అవ్వాతాతల ముఖాల్లో ఆనందం చూస్తున్నాం
- నియోజకవర్గ వ్యాప్తంగా 789 స్పౌజ్ పెన్షన్లు మంజూరయ్యాయి
- అన్నదాతలను ఆదుకునే అన్నదాత సుఖీభవ అమలు నేడు
- ఎన్నికలకు ముందు చేసిన ప్రతి వాగ్దానం అమలు చేస్తున్నాం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

2లో..

# గవర్నర్ అశోక్ గజపతి రాజును సన్మానించిన ఎంపీ వేమిరెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇటీవల గోవా గవర్నర్‌గా నియమితులైన మాజీ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతి రాజుని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సన్మానించారు. కేంద్రం అశోక్ గజపతి రాజును ఇటీవల గోవా గవర్నర్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం ఢిల్లీ విమానాశ్రయంలో అశోక్ గజపతి రాజు దంపతులను కలిసిన ఎంపీ వేమిరెడ్డి.. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. గోవా గవర్నర్‌గా నియమితులు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. దేశానికి మరిన్ని సేవలు అందించాలని ఎంపీ వేమిరెడ్డి ఆకాంక్షించారు.



# మెట్టప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం



*(మొదటి పేజీ తరువాయి)*

ఆత్మకూరు చరిత్రలో నిలిచేలా మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రెండు రోజుల పాటు ఈ జాబ్‌మేళా నిర్వహిస్తామన్నారు. సుమారు 90కి పైగా రాష్ట్ర, జాతీయ స్థాయి కంపెనీలు ఈ మేళాలో పాల్గొంటున్నాయని, సుమారు 3వేలకు పైగా యువతీ యువకులు రిజిస్ట్రేషన్లు చేసుకుని జాబ్‌మేళాలో పాల్గొంటున్నారని చెప్పారు. నిర్దిష్ట ప్రక్రియల మేరకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్, స్పాట్ రిజిస్ట్రేషన్లు, విద్యార్హతల పరిశీలన, కంపెనీల ఎంపిక, ఇంటర్వ్యూలు, స్పాట్ అపాయింట్‌మెంట్లు వంటి దశలవారీగా ఎంపిక పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. మెట్టప్రాంత నిరుద్యోగ యువత బంగారు భవిష్యత్ కోసం గుండ్రా సతీష్‌రెడ్డి సంపూర్ణ సహకారంతో, జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమాన్ని ఇంతపెద్దఎత్తున ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జాబ్‌మేళాకు విచ్చేసిన ప్రతిఒక్కరికి ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యంగా మంత్రి ఆనం స్పష్టం చేశారు.



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి గొప్ప సంకల్పంతో ఈ జాబ్ మేళాకు శ్రీకారం చుట్టారన్నారు. పదేపదే జాబ్‌మేళాపై తనతో మాట్లాడుతూ ఎక్కువ కంపెనీలు వచ్చేలా కృషిచేశారని, అధికారులు, కార్యకర్తలతో సమీక్షలు నిర్వహించి, అందరిని సమన్వయం చేసుకుంటూ అన్నీ తానై ముందుకు నడిపించారన్నారు. నిరుద్యోగ యువత అందరూ మన ఇంటి ముందుకు నడిచివచ్చిన ఉద్యోగాలను సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్ పొందాలని పిలుపునిచ్చారు. సుమారు 30కి పైగా పేరెన్నిక గల జాతీయ స్థాయి కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొంటున్నాయని, ప్రతిఒక్కరూ ఈ అద్భుత అవకాశాన్ని చేజార్చుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వెనుకబడిన మెట్ట ప్రాంతంలోని యువతీ యువకులు ఆంగ్లభాష నైపుణ్యంలో కొద్దిగా వెనుకబడి ఉంటారే గాని, ఉద్యోగాల్లో కష్టపడి పనిచేసి తమ సామర్థ్యాలను నిరూపించుకుంటారని వివరించారు.

జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు నిర్వహించిన పలు జాబ్‌మేళాల్లో దాదాపు 2 వేల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. మన ముందుకొచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జీతం తక్కువని, చిన్న ఉద్యోగం అని చూడకుండా మనల్ని వెతుక్కుంటూ వచ్చిన ఉద్యోగంలో చేరి మంచి ప్రావీణ్యం సంపాదిస్తే కొద్దికాలంలోనే ఉన్నత స్థితికి చేరవచ్చునన్నారు. చేరిన ఉద్యోగంలో కష్టపడి పనిచేసి మంచి అనుభవం సాధిస్తే, ఉన్నత పదవులు తప్పక వరిస్తాయని యువతకు ఉద్బోధించారు. మనం వేసే తొలి అడుగే మన జీవితానికి మంచి బాటలు వేస్తుందన్నారు. ఈ జాబ్‌మేళాలో ఉద్యోగాలు పొందిన అందరూ తప్పకుండా ఉద్యోగాల్లో చేరాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇదే విధమైన స్ఫూర్తితో జిల్లా లోని మిగిలిన నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించేందుకు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్, ఏపీ ఇన్ లాండ్ అథారిటీ చైర్మన్ డాక్టర్ జడ్ శివప్రసాద్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి, ఎన్‌డీసీసీ బ్యాంకు చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, ఆర్డీవో పావని, తహశీల్దార్ పద్మజ, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో అమలవుతున్న పింఛన్ల పథకం దేశంలోనే రికార్డ్



*(మొదటి పేజీ తరువాయి)*

ఐదేళ్లు పట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి రూ.4 వేలకు పెంచిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించబోతున్నామన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్‌లో భాగంగా కేంద్రం రూ.2 వేలు ఇస్తుండగా, అన్నదాత సుఖీభవలో రాష్ట్ర వాటాగా రూ.5 వేలు కలిపి ఇవ్వబోతున్నామన్నారు. మొత్తంగా కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు కలిపి ఏడాదికి రూ.20 వేలు అందజేస్తున్నామన్నారు. ఈ విధంగా దేశంలోని ఏ రాష్ట్రంలో అదనపు నగదు అందజేయడం లేదన్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించబోతున్నామని, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ఇప్పటికే అమలులో ఉందన్నారు. ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతలో ఒక అన్న క్యాంటీన్ మంజూరు చేశారని, సర్వేపల్లికి సంబంధించి ముత్తుకూరులో నిర్మాణ పనులు చేపట్టామన్నారు. పీ4 కార్యక్రమంలో భాగంగా గిరిజన కాలనీలను కంపెనీలు దత్తత తీసుకునే కార్యక్రమం చేపట్టామని, ముత్తుకూరు పంచాయతీని అదానీ కృష్ణపట్నం పోర్టు దత్తత తీసుకుందన్నారు. సెంబ్ కార్ప్ సీఎస్ఆర్ నిధులు రూ.1.90 కోట్లతో సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన పరికరాలు సమకూరుస్తున్నామని, కండలేరు ఎడమ కాలువ మోటార్లను సర్వీసింగ్ చేయించడంతో పాటు కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌కు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయిస్తున్నామన్నారు. అన్ని పనులు పూర్తి చేయించి నేటి నుంచి ఎడమ కాలువకు సాగునీరు అందించబోతున్నామన్నారు. కాకాణి కక్షపూరితంగా అడ్డుకున్న సోమశిల దక్షిణ కాలువ పెండింగ్ పనులను దాత సహకారంతో పూర్తి చేయించే సన్నాహాల్లో ఉన్నామన్నారు. వెంకటాచలం మండలం చవటపాళెంలో రూ.360 కోట్లతో ఎన్‌సీఈఆర్‌టీ నిర్మాణ పనులు ప్రారంభం కాబోతున్నాయన్నారు. నేడు నెల్లూరు నర్తకీ సెంటరులో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని మా పార్టీ నేతల సూచనల మేరకు మరో రోజు నిర్వహించాలని వాయిదా వేశామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పేదల సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలన అందించే సామర్థ్యం కూటమి ప్రభుత్వానికి మాత్రమే ఉందన్న విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆచరణలో అమలు చేసి చూపిస్తున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని గుమ్మళ్ళదిబ్బ – గాంధీ గిరిజన సంఘంలో ఆమె ఇంటింటికెళ్ళి పెన్షన్ల పంపిణీ చేపట్టారు. ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా, ప్రతి నెల క్రమం తప్పకుండా 1వ తేది పెన్షన్ పంపిణీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 1వ తేది ఆదివారం, మరేదైనా సెలవు దినం వస్తే ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ చేస్తూ మానవత్వం చాటుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. నాడు అన్న ఎన్టీఆర్ 250 రూపాయలతో పెన్షన్ ప్రారంభిస్తే.. నేడు చంద్రబాబు 4 వేలకు పెంచారన్నారు. అవ్వాతాతలు మరొకరిపై ఆధార పడకుండా గౌరవప్రదమైన జీవితం గడిపేందుకై 3 వేలున్న పెన్షన్.. 4 వేలుకు పెంచారన్నారు. గతంలో ఇస్తున్న 3 వేల రూపాయలున్న పెన్షన్ మొత్తాన్ని 6 వేలకు పెంచి దివ్యాంగులకు ఆర్థిక భద్రత కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా కొత్తగా 789 స్పౌజ్ పెన్షన్లు మంజూరయ్యాయని, కొత్తగా పెన్షన్లకు అర్హులైన వారు సచివాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికలకు ముందు చేసిన ప్రతి వాగ్దానం అమలు చేస్తున్నామని, నేడు అన్నదాతలను ఆదుకునే అన్నదాత సుఖీభవ పథకం అమలులోకి రానుందన్నారు. దీపం పథకం ద్వారా అక్క చెల్లెమ్మలు ఏడాదికి 3 సిలెండర్లు అందిస్తున్నామని, కుటుంబంలో బడి ఈడు పిల్లలు ఎంతమంది ఉన్నా ఎటువంటి పరిమితులు లేకుండా ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పథకం మేలు చేశామన్నారు. ఆగస్టు 15న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గతంలో తట్టెడు మట్టికి నోచుకోని రోడ్ల బాగు చేసున్నామన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామిక అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో తహసీల్దారు సుబ్బయ్య, ఎంపీడీఓ శ్రీహరి రెడ్డి, కోవూరు సర్పంచ్ యాకసిరి విజయమ్మ, ఎంపీపీ తుమ్మల పార్వతి, కోవూరు టీడీపీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, టిడిపి బూత్ కమిటీ కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

## 30 డివిజన్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం 30 డివిజన్ వండ్లూరు కాలనీలో 17 లక్షలతో సీసీ రోడ్డు పైపులైను నిర్మాణ పనులకు తెలుగుదేశం పార్టీ నేతలు కార్పొరేషన్ అధికారులు కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సహాయ సహకారాలతో గడచిన ఏడాదిగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. 30 డివిజన్ అవసరాలకు అనుగుణంగా వివిధ రహదారులు, కాలువల నిర్మాణాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ కార్యాలయం ఇన్చార్జి దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి మన్నేపల్లి రఘు, కో క్లస్టర్ ఇంచార్జ పల్నాటి మస్తాన్ నాయుడు, 30వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు అత్తివరపు యానాదయ, టిడిపి నాయకులు తురక ఆనందరావు, ఓబుల్ రాజు, కూకాటి వేణు, విజయ్‌రెడ్డి, విఘ్నేశ్వరరావు, శ్రీనివాసులు రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, చాణక్యపురి మస్తాన్, కాజా, నజీర్, గులాం రసూల్, ఖాసిం, శేషారెడ్డి, తురకా కృష్ణ, శ్రీనివాసుల రెడ్డి, సురేష్, దుర్గాప్రసాద్, లక్ష్మణ్, విక్రమ్, బాలాజీ, నాగేశ్వర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మల్లి, షాహుల్, ఈశ్వరయ్య, శంకర్, రత్తయ్య, అరుణమ్మ, రుక్మిణి, 30వ డివిజన్ జనసేన అధ్యక్షుడు కరీం, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్‌ను అడ్డుకునేందుకు ఇంతగా దిజారిపోవాలా ?

- రోడ్లను తవ్వి, బారికేడ్లను అడ్డం పెట్టి ఆటంకాలు
- జగన్‌ను కలవనివ్వకుండా జనంను అడ్డుకోగలరా ?
- నోటీసులు, కేసులతో అభిమానులను నిలువరించగలరా
- లాఠీచార్జ్‌తో భయబ్రాంతులకు గురి చేసే యత్నం
- ఎన్ని కుట్రలు చేసినా వైఎస్ జగన్‌ను ఆపలేరు
- స్పష్టం చేసిన మాజీ మంత్రి అనిల్ యాదవ్




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో మాజీ సీఎం వైయస్ జగన్‌ను అడ్డుకునేందుకు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కార్ ఇంతగా దిగజారిపోవాలా అని మాజీ మంత్రి అనిల్ యాదవ్ మండిపడ్డారు. గురువారం నెల్లూరు జిల్లా వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎప్పుడూ చూడని విధంగా రోడ్లను తవ్వి జనంను ఆపాలని ప్రయత్నించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బారికేడ్లు అడ్డం పెట్టి అభిమానులను వైయస్ జగన్‌కు దూరం చేయాలనుకోవడం చంద్రబాబు అవివేకమని అన్నారు. లాఠీచార్జ్‌తో ప్రజలను భయబ్రాంతులకు గురి చేసేందుకు పోలీసులను దుర్మార్గంగా ఉపయోగించుకున్నారని ధ్వజమెత్తారు. ఎన్ని కుట్రలు చేసినా వైయస్ జగన్‌కు ఉన్న ప్రజాధరణను ఆవగింతైనా తగ్గించలేకపోయారన్నారు. తమ పార్టీ నాయకులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, ప్రసన్నకుమార్ రెడ్డిలను పరామర్శించడానికి మాజీ సీఎం వైయస్ జగన్ నెల్లూరు పర్యటనకు వస్తుంటే కూటమి నాయకులు తట్టుకోలేకపోయారు. ఆంక్షల పేరుతో చివరి వరకు ఆయన పర్యటనను అడ్డుకోవాలని చూశారు. చివరికి అది సాధ్యం కాకపోవడంతో ఆయన కోసం వచ్చే వేలాది మంది అభిమానులను పోలీసులతో బెదిరించి, భయపెట్టి రోడ్ల మీదకు రాకుండా చేయడానికి ఆఖరి క్షణం వరకు ప్రయత్నించారు. హెలిప్యాడ్ దగ్గర, జైలు వద్ద, ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటి వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి విచిత్రమైన ఆంక్షలు సృష్టించి జగన్ పర్యటనకు ప్రజలెవరూ రాలేదని మీడియాలో చూపించే ప్రయత్నం చేసిన కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. వైయస్ జగన్ కోసం వచ్చే వెలకట్టలేని ప్రజాభిమానాన్ని ఎవరికీ ఆపతరం కాదని నెల్లూరు పర్యటనతో మరోసారి నిరూపితమైంది. గత వారం పదిరోజులుగా నెల్లూరు జిల్లాలో పోలీసులు అనుసరించిన వైఖరి చూస్తే ఇక్కడున్న వారందరికీ మనం బ్రిటీష్ పాలనలో ఉన్నామా.. అనే అనుమానాలు కలుగుతున్నాయి. జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న ప్రతిపక్ష నేతకు రక్షణ కల్పించడం కోసం కేవలం 10 మంది పోలీసుల భద్రత కల్పించి, ఆయన కోసం వస్తున్న ప్రజలను అడ్డుకోవడానికి దాదాపు 2 వేల మంది పోలీసులను కూటమి ప్రభుత్వం మోహరించింది. నెల్లూరు కార్పొరేషన్, ఓగూరు చుట్టూ వాహనాలు వెళ్లకుండా రోడ్లు తవ్వేసిన దారుణమైన అకృత్యాలకు పాల్పడ్డారని చెప్పారు. ప్రభుత్వం పోలీసులతో ఎన్ని ఆటంకాలు కల్పించినా అవన్నీ లెక్క చేయకుండా అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. వైయస్ జగన్‌కు ఉన్న ప్రజాభిమానాన్ని చూసి ప్రభుత్వమే భయపడిందని ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలపై ఏవైనా కేసులు నమోదైనా భయపడాల్సిన పనిలేదని వివరించారు. వారందరికీ లీగల్‌గా పార్టీ అండగా నిలబడుతుంది. వేలాది మంది అభిమానులు వచ్చినప్పుడు జరిగిన తోపులాటలో కానిస్టేబుల్ కింద పడితే దాన్ని కూడా కూటమి నాయకులు రాజకీయం చేస్తున్నారు. ఆ సంఘటనను అడ్డం పెట్టుకుని మా నాయకులు ప్రసన్నకుమార్ రెడ్డి మీద కేసు పెట్టాలని చూస్తున్నారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు వైయస్సార్సీపీ భయపడేది ప్రసక్తే ఉండదు. వారం రోజులుగా ఎల్లో మీడియాకు చెందిన ఛానెళ్లు, పేపర్లు నా వ్యక్తిత్వ హననం చేయడమే పనిగా పెట్టుకుని నా మీద అసత్య కథనాలు ప్రసారం చేస్తున్నాయని. మైనింగ్ వ్యవహారంలో కేసులు ఎదుర్కొంటున్న శ్రీకాంత్ రెడ్డి తాను కలిసి క్వార్ట్జ మైనింగ్ చేసి కొన్ని ఆస్తులు కూడబెట్టామని, ఆ విధంగా శ్రీకాంత్‌రెడ్డి వాంగ్మూలం ఇచ్చాడని పేపర్లలో అసత్య కథనాలు రాయిస్తున్నారు. నిజానికి తాను ఆ వాంగ్మూలం ఇవ్వలేదని, పోలీసులు తనతో బలవంతంగా సంతకం చేయించుకున్నారని శ్రీకాంత్‌రెడ్డి జడ్జి ముందు వాంగ్మూలం ఇచ్చారు. అక్రమ మైనింగ్ చేసి ఆస్తులు కూడబెట్టానని రాస్తున్న ఇవే పేపర్లు, గతంలో నేను రెడ్లకు వ్యతిరేకమని, కాకాణి గోవర్ధన్‌రెడ్డితో నాకు పడటం లేదని, అనిల్‌కి వ్యతిరేకంగా వాళ్లంతా ఒక్కటయ్యారని కూడా కథనాలు రాశారు. ఇప్పుడు ఇవే ఛానెళ్లు నేను, కాకాణి కలిసి ఒక డీల్ చేశామని రాస్తున్నాయి. మంత్రిగా అయిన కొత్తలో తప్ప, గడిచిన అయిదేళ్లుగా నేను ఏనాడూ కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఇంటి గడప తొక్కలేదు. మా మధ్య మనస్పర్థలు సృష్టించి దూరం చేసిన వారే, ఈరోజు పార్టీ మారి మేమిద్దరం ఒక్కటిగా డీల్స్ చేశామని పత్రికల్లో ఆధారాల్లేకుండా అసత్య వార్తలు రాయిస్తున్నారు. నాపైన తప్పుడు కథనాలు రాస్తున్న వారికి సవాల్ చేస్తున్నాను. నా ఆస్తులపై ఎలాంటి విచారణకైనా సిద్ధం. దీనిపై సీఎం చంద్రబాబుకు కూడా లేక రాసేందుకు సిద్ధం. వైయస్ఆర్‌సీపీలో ఉండి, ఎన్నికల్లో తెలుగుదేశంలో చేరిన ఆ దంపతులే నాపైన కక్షతో తప్పుడు కేసుల్లో ఇరికించేందుకు కుట్రలు చేస్తున్నారని తెలిపారు.

## బనకచర్ల ప్రాజెక్టుపై

# అంత ద్వేషమెందుకు ?



- సముద్రంలో వృథాగా కలిసిపోయే 3 వేల టీఎంసీల్లో 200 టీఎంసీలు వాడుకుంటామంటే అభ్యంతరాలా !
- లోకేష్ బాబు ఏం తప్పు మాట్లాడారని హరీష్‌రావు అక్కసు వెళ్లగక్కుతున్నారు
- ఏపీ ప్రజలను పాకిస్థాన్ తీవ్రవాదులుగా భావించొద్దు
- రాయలసీమను గోదావరి జలాలతో రతనాల సీమ చేస్తానన్న కేసీఆర్ మాటలను మరిచిపోవద్దు
- మీడియాతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సముద్రంలో వృథాగా కలిసిపోయే నీటితో మేము బనకచర్ల ప్రాజెక్టు కట్టుకుంటామంటే తెలంగాణ సోదరులకు వచ్చిన నష్టమేంటి ? అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం ఆయన నెల్లూరులో మీడియాతో మాట్లాడారు. గోదావరి మిగులు జలాలు 200 టీఎంసీలతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మించుకుంటే తెలంగాణకు అభ్యంతరం ఎందుకు ? అని మంత్రి నారా లోకేష్ బాబు మాట్లాడారని, 1540 టీఎంసీలను నికరజలాలుగా నిర్ధారించారు.. ఏపీకి 572 టీఎంసీలు, తెలంగాణకు 968 టీఎంసీలు కేటాయించారన్నారు. ఇప్పటివరకు అన్ని ప్రాజెక్టులు కలిపినా రెండు రాష్ట్రాలు 800 టీఎంసీలను కూడా వాడుకోలేకపోతున్నాయని, పోలవరం ప్రాజెక్టుకు 301 టీఎంసీల అలికేషన్ మాత్రమే జరిగింది.. ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాక ఆ జలాలను ఇప్పటివరకు వాడుకోలేదన్నారు. పట్టిసీమ ద్వారా కొంత నీటిని పంపింగ్ చేసుకుంటున్నామని, ఏటా 2500 నుంచి 3 వేల టీఎంసీల జలాలు వరద రూపంలో సముద్రంలో కలిసిపోతున్నాయన్నారు. వరదల కారణంగా గోదావరి పరివాహక ప్రాంతంలోని మా ప్రాంత రైతులు, ప్రజలు ఏటా రూ.2 వేల కోట్లు నష్టపోతున్నారన్నారు. ఎగువ భాగంలో తెలంగాణ ప్రజలకు ఎలాంటి వరద కష్టాలు లేవన్నారు. తెలుగు బిడ్డలందరం కలిసిపెరిగాం.. మీరు కూడా ఉమ్మడి ఏపీలో మంత్రులుగా వ్యవహరించారన్నారు. రాష్ట్రం విడిపోయినంత మాత్రాన మన మధ్య బేధాలెందుకు ? అన్నారు. సముద్రంలోకి అయినా నీటిని వథాగా పోనిస్తాం.. కానీ బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఏపీ వాడుకోవడానికి ఒప్పుకోబోమని హరీష్ రావు చెప్పడం బాధాకరమన్నారు. ఒక్క చుక్క గోదావరి నీటిని కూడా ఏపీ ప్రజలు వాడుకోవడానికి లేదని చెప్పడానికి నోట మాట ఎలా వస్తుందన్నారు. మన అందరం అన్నదమ్ములమని విషయాన్ని మా తెలంగాణ సోదరులు మరిచిపోవద్దన్నారు. ఏపీ ప్రజలను పెహల్గాంలో దారుణానికి పాల్పడిన ఉగ్రవాదులుగా పరిగణిస్తున్నారా ? 3 వేలు టీఎంసీలు సముద్రంలో కలిసిపోయినా పర్వాలేదు..200 టీఎంసీలు బనకచర్ల ద్వారా ఏపీ వాడుకోవద్దంటే ఎట్లా చెప్పండన్నారు. గోదావరి నది మీద తెలంగాణలో ప్రాజెక్టులు కట్టినా అభ్యంతరం చెప్పబోమని మా సీఎం చంద్రబాబు నాయుడు కేబినెట్ వేదికగా ఇప్పటికే స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద 20 రిజర్వాయర్లు కట్టుకుని 450 టీఎంసీలు వాడుకుంటున్నారని, నికర జలాలు 1540 టీఎంసీలు పక్కన పెడితే మిగులు జలాలను కింద రాష్ట్రం వాడుకునే హక్కుందని, అవి కూడా వాడుకోవడానికి లేదంటే ఎట్లా అన్నారు. లోకేష్ బాబు ఏం తప్పు మాట్లాడారని హరీష్ రావు ఏపీపై అక్కసు వెళ్లబోస్తున్నారన్నారు. ఏపీ ప్రజలంటే మా తెలంగాణ సోదరులకు అంత ద్వేషమెందుకు ? తెలుగు ప్రజలందరూ బాగుండాలని మేం కోరుకుంటున్నాం.. మీరేమో మమ్మల్ని పాకిస్థాన్ పౌరులుగా చూస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన అనుమతులు ఇవ్వలేదని మాకు తెలుసు.. అయినా కట్టుకున్నారు సంతోషమన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై మీ అభ్యంతరాలను కేంద్ర ప్రభుత్వానికి పెట్టుకోండన్నారు. మేం మాత్రం మా హక్కుగా మిగులు జలాలను రోజుకు 2 టీఎంసీల చొప్పున 200 టీఎంసీలు వాడుకుంటామన్నారు. ఎగువ ప్రాంతంలో మీరు భారీగా ప్రాజెక్టులు కట్టి మాకు నీళ్లురాకపోతే నష్టపోయేది మేమే కదా.. ఐదారేళ్లకు ఒకసారి గోదావరి మిగులు నీళ్లు రాకపోతే ఇబ్బందులు పడేది మేమే కదా, కరువొచ్చినా, వరదొచ్చినా నష్టాలు ఎదుర్కొనేది మేమే...అసలు ప్రాజెక్టే వద్దంటే ఎలా అని ప్రశ్నించారు. కాళేశ్వరం, సీతారామసాగర్, తుమ్మిడి తదితర ప్రాజెక్టులన్నింటిని అనుమతులతో కట్టారా.. మేం ఏ ప్రాజెక్టుపైనా అభ్యంతరం చెప్పడం లేదన్నారు. ఏపీలో ఓడరేవుల ఏర్పాటు, కొత్త పరిశ్రమల స్థాపనను మీరు స్వాగతించి సంతోషించండన్నారు. తెలుగు రాష్ట్రాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందాలని, దేశంలోనే అగ్రస్థానంలోనే నిలవాలని మేం ఆకాంక్షిస్తామన్నారు. రాష్ట్రం విడిపోయినప్పటికీ సమయం దొరికితే హైదరాబాద్‌కు వచ్చి గడపటానికి ఇష్టపడతామన్నారు. మీరు మాత్రం ఒక్క చుక్క గోదావరి జలాలు వాడుకోవడానికి లేదంటే చాలా బాధపడుతున్నామన్నారు. కరువు పరిస్థితులను ఎదుర్కొనే రాయలసీమ ప్రాంతానికి మిగులు జలాలను తరలించేందుకే బనకచర్ల ప్రాజెక్టు చేపడుతున్నా మన్నారు. ఏడాదికి ఒక పంట పండించుకుంటే రాయ లసీమ ప్రజలు కూడా అందరితోపాటు సంతోషంగా ఉంటారన్నారు. రాయలసీమ, నెల్లూరు, పల్నాడు ప్రాంతాల్లో 60 టీఎంసీలతో అదనంగా 7.42 లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చుకునే అవకాశం ఉంది.. మరో 20 టీఎంసీలతో 2.58 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించుకోవచ్చన్నారు. 80లక్షల మందికి తాగునీటి కోసం 20 టీఎంసీలు, పరిశ్రమలకు మరో 20 టీఎంసీలు కేటాయించేందుకు ఈ ప్రాజెక్టు చేపడుతున్నామన్నారు. గోదావరి జలాలు ఏపీకి తెచ్చి రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని కేసీఆర్ ఇచ్చిన మాటను మరిచిపోతే ఎలా ? అన్నారు. తిరుపతిలో వైసీపీ నేత రోజా ఇంటికి భోజనానికి వచ్చినప్పుడు ఆయన చెప్పిన మాటలను గుర్తుచేసుకోవాలని కోరారు.

# నియోజకవర్గానికి 696 స్పౌజ్ పెన్షన్లు మంజూరు

## నూతన ఫించన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**దుత్తలూరు/వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గానికి 696స్పౌజ్ పెన్షన్లు మంజూరైనట్లు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. శుక్రవారం దుత్తలూరు మండలం ఏసీ కాలనీ నందు స్పౌజ్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని అవ్వ తాతలకు, అక్క చెల్లెమ్మలకు పింఛన్ పంపిణీ చేశారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజల మౌలిక సమస్యలను తెలుసుకొని వాటిని త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గానికి 696స్పౌజ్ పెన్షన్లు మంజూరయ్యాయని, ప్రజల వద్ద నుండి వచ్చిన వినతులను అధికార యంత్రాంగం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. వాటిని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం 696స్పౌజ్ పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని మండలాలు వారిగా దుత్తలూరు మండలానికి 66 జలదంకి మండలానికి 122 కలిగిరి మండలానికి 116 కొండాపురం మండలానికి 103, సీతారాంపురం మండలానికి45, ఉదయగిరి మండలానికి 82, కొండాపురం మండలానికి 62, వింజమూరు మండలానికి 100, పెన్షన్లు మంజూరు చేశారని తెలిపారు. గత ప్రభుత్వం నుండి ఇప్పటివరకు భర్త చనిపోయిన వారు ఎంతోమంది నిరాశ్రయులుగా ఉన్నారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, భర్త పెన్షన్లను భార్యలకు మంజూరు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉండేల గురువారెడ్డి, సీనియర్ నాయకులు చీకుర్తి రవీంద్రబాబు, పాముల సుబ్బరాయుడు, చిదర్ల మల్లికార్జున, అన్నపురెడ్డి వెంగళరెడ్డి, శనివారపు వెంకటేశ్వర్లు రెడ్డి ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.

# 18వ వార్డులో పెన్షన్ పంపిణీ



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు సద్వినియోగం చేసుకోవాలని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం కావలి పట్టణం 18వ వార్డు బాలకృష్ణారెడ్డి నగర్‌లో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు వితంతు పింఛన్లు అందజేశారు. అనంతరం పించనుదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను, కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, వ్యాధిగ్రస్తులకు కూటమి ప్రభుత్వం పింఛన్లను పెద్దమొత్తంలో పెంచి అండగా నిలిచిందని అన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని అయినా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పార్టీలకు, కులాలకతీతంగా వృద్ధులకు, వితంతువులకు 4వేల రూపాయలు, వికలాంగులకు 6వేలు, తల సేమియా కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పదివేల రూపాయలు, సంపూర్ణ వికలాంగులకు 15వేల రూపాయలు పెన్షన్లు ప్రతి నెల ఒకటవ తేదీనే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అధికారులు ప్రజాప్రతినిధులు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. కావలి నియోజకవర్గంలో కొత్తగా 666 మందికి వితంతు పెన్షన్లు అందజేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భర్తలు చనిపోయిన తర్వాత భార్యలకు ఆర్థికంగా అండగా ఉండటం ప్రభుత్వ బాధ్యత అంటూ, ముఖ్యమంత్రి చంద్రబాబు వితంతు పెన్షన్లు అందజేసి వారి కుటుంబాల్లో సంతోషాలు నింపారని అన్నారు. అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిశ్చయించిందని తెలిపారు. పేద ప్రజలకు కొత్త కాలనీలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేద, బడుగు బల హీన వర్గాల కోసం టీడీపీ కష్టపడుతుందని తెలిపారు. 666 మందికి పెన్షన్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, డిఈ సాయిరామ్, టీడీపీ నాయకులు కండ్లగుంట మధుబాబు నాయుడు, శానం హరి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వితంతువులకు ఊరట



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లతోపాటు ప్రస్తుత నెలలో స్పౌజ్ పింఛన్లను మంజూరు కావడంతో వారిలో ఆనందాలు వారిలో ఆనందాలు వెల్లి విరుస్తున్నాయని తెలుగుదేశం కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు శుక్రవారం పంచాయతీ పరిధిలోని బొమ్మరాజు చెరువు గ్రామంలో చల్లా ఆధ్వర్యంలో పింఛన్లను సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ పివి శేఖర్ ద్వారా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చల్ల మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2019 నుంచి పెండింగ్లో ఉన్న పంపిణీ చేయడం ఆనందదాయకమన్నారు. ప్రతి ఒక్కరికి నాలుగు వేల రూపాయలు చొప్పున పింఛన్ అందుతుందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పేద కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సామాజిక పింఛన్లను పండుగ వాతావరణంలో పింఛన్దారులకు అందజేయాలని సూచించారని తెలిపారు. అలాగే మండలంలో అన్ని సచివాలయాల పరిధిలో తెలుగుదేశం పార్టీ నేతలు బూతు కన్వీనర్లు కార్యదర్శులు సచివాలయ సిబ్బంది కలిసి పింఛన్లను పంపిణీ చేశారు. పింఛన్ పంపిణీ కార్యక్రమంలో గూడా నర్సారెడ్డి కోడూరు నాగిరెడ్డి గంగపట్ల వెంగయ్య గురజాల వాసు నాయుడు మంచాల శ్రీనివాసులు నాయుడు సుదర్శన్‌రెడ్డి ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫించన్ల పంపిణీలో జాగర్లమూడి



**కొండాపురం, మేజర్‌న్యూస్ :** మండలం ఆదిమూర్తిపురం గ్రామంలో 'ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలు మేరకు టీడీపీ నాయకులు జాగర్లమూడి శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ రవీంద్ర, ప్రశాంతి ఆధ్వర్యంలో బూత్ నెంబర్ 218లో ఉదయం 6:00 గంటలు నుంచిపెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఐతా వెంకటేష్, పోలినేని మాల్యాద్రి, కొల్లా రామకృష్ణ, పాటిబండ్ల వేణు పాల్గొన్నారు.

## ప్రశాంతమ్మ మాటే మాకు వేదం : టీడీపీ



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతమ్మ ఆదేశాల మేరకు కుడితిపాలెం గ్రామ అధ్యక్షులు అప్పాని శ్రీనివాసులు, ఇందుకూరుపేట మండల కార్యదర్శి షైక్ ఇస్మాయిల్, యూత్ లీడర్ దొడ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన వితంతు నూతన పెన్షన్స్ గ్రామంలో వచ్చిన అందరికి ఇవ్వడం జరిగింది. చందన్న పాలనా, ప్రశాంతమ్మ నాయకత్వంలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో వలుమూడి చెన్నయ్య, దొడ్ల పెంచలయ్య, గుమ్మడి పరందమయ్య, దొడ్ల కిష్టయ్య, ఈరి ప్రవీణ్, చింతల జీన్య, సూరి సుధీర్, అల్లా భక్షు, సచివాలయం స్టాఫ్ ప్రియాంక, అంగనవాడి మేడం గంగపట్నం రమణమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పౌజ్ నూతన ఫించన్లు పంపిణీ కార్యక్రమం



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పౌస్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కావలి నియోజక వర్గం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు 13వ వార్డులో కొత్తగా మంజూరైన వితంతువు పెన్షన్లను వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పోతుగంటి శ్రీకాంత్, వార్డు నాయకులతో కలిసి పాల్గొన్నారు. ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేసి తెలుగుదేశం పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వారిని ఆరా తీశారు. అంతే కాకుండా అరుహు ఉండి పెన్షన్ రాకుండా ఉంటే సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని వారు తెలిపారు. అనంతరం ఇన్చార్జి పోతుగంటి శ్రీకాంత్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలు కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అభివృద్ధి పథంలో ముందుకు సాగిపోతున్నారని, సంక్షేమల రారాజుగా పిలవబడుతున్న నారా చంద్రబాబునాయుడుకి, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## ఫించన్ల పంపిణీలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో 34వ వార్డు సచివాలయం నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, మాజీ ఏఎంసి ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. అనంతరం వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి పెన్షన్ మంజూరు చేశారు. అనంతరం మలిశెట్టి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి శర వేగంతో జరుగుతుందని అలాగే కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అభివృద్ధిలో ముందు దూసుకుపోతున్నారని తెలిపారు. ప్రతి గృహానికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి వివరించారు అలాగే అర్హులై ఉండి పెన్షన్ మంజూరు కాకపోతే సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రావణ శుక్రవార శోభ.. వైభవంగా వరలక్ష్మీ వ్రతం

- మంత్రి నారాయణ నివాసంలో వైభవంగా వరలక్ష్మీ వ్రత కార్యక్రమం
- వ్రతంలో పాల్గొని పూజలు నిర్వహించిన నెల్లూరు టిడిపి మహిళా నేతలు, కార్యకర్తలు
- అమ్మవారి ఆశీర్వాదం ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్న మంత్రి నారాయణ సతీమణి రమాదేవి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నివాసంలో శ్రావణమాస శోభ నెలకొంది. వరలక్ష్మి వ్రతం సందర్భంగా పూజగదిని అలంకరించిన మంత్రి సతీమణి పొంగూరు రమాదేవి వరలక్ష్మీవ్రత పూజలు శుక్రవారం నిర్వహించారు. విష్ణుసహస్ర పారాయణం, లక్ష్మీ అష్టోత్తర నామావళి, కుంకుమార్చనలతో విశేషపూజలు నిర్వహించారు. మంత్రి నారాయణ అఖండ విజయంలో భాగస్వాములైన సిటీ నియోజకవర్గ నేతలను, కార్యకర్తలను సతీ సమేతంగా ఆహ్వానించి పసుపు కుంకుమలు, కొత్త వస్త్రాలను అందచేశారు. సర్వాలంకార శోభితురాలై మంత్రి ఇంట కొలువుదీరిన వరలక్ష్మీ దేవి దివ్యమంగళ స్వరూపాన్ని కనులారా దర్శించిన మహిళలు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. మంత్రి నారాయణ సతీమణి రమాదేవి మాట్లాడుతూ.. ఆనందకరమైన వైవాహిక జీవితం, ఆర్థిక పురోభివృద్ధి, కుటుంబంలో సామరస్య పూర్వకమైన వాతావరణం ఇవ్వమని కోరుకుంటూ మహిళలు వరలక్ష్మీ దేవిని పూజిస్తారని తెలిపారు. ప్రజలందరిపై అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన బీజేపీ, మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి శ్రావణ శుక్రవారం పూజ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం, దుర్గామిట్టలో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఆగస్టు 1వ తేదీ శ్రావణ మాసం 2వ శుక్రవారం సందర్భంగా ఉదయం. 7 గంటలకు శ్రీ అమ్మవారి అంతరాలయంలో పూలంగి సేవ నిర్వహించడం జరిగింది. పూలంగి సేవ, పల్లకీ సేవకు ఉభయకర్తలుగా సుధాకర్ రెడ్డి - స్వర్ణమ్మ దంపతులు వ్యవహరించినారు తదుపరి అనివెట్టి మండపం నందు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేసి లక్షకుంకుమార్చన పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు సూరావఝ్జుల రఘు రామ మూర్తి, ఉప ప్రధాన అర్చకులు శ్రీ కుప్పచి రవీంధ్ర, వేదపండితులు, అర్చకులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. లక్షకుంకుమార్చన పూజ కార్యక్రమమునకు ఆల్తూరు సులోచనమ్మ, ఆల్తూరు గిరీష్ కుమార్‌రెడ్డి లత, ఆల్తూరు మహేష్ కుమార్ రెడ్డి - రాధిక వ్యవహరించినారు. పై కార్యక్రమములో కోటంరెడ్డి సుజితమ్మ, చెక్కా అహేల్యా 28వ డివిజన్ కార్పొరేటర్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ అమ్మవారిని దర్శించుకొని అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ప్రతి శుక్రవారం భక్తుల విరాళాల ద్వారా దేవస్థానం తరపున అన్నదాన కార్యక్రమం జరుగుచున్నది. ఈ శుక్రవారం ఐదు వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేయుట జరిగింది. అన్నదాన కార్యక్రమంకు ఉభయకర్తలుగా మాధవయ్య ఫర్నీచర్ నెల్లూరు వారు వ్యవహారించి నారు. ఇదేవిధముగా ప్రతి శుక్రవారం జరగు అన్నదాన కార్యక్రమంకు భక్తులు విరాళాలు ఇవ్వవలసినదిగా ఆలయ కార్యనిర్వహణాధికారి కోరారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు వీణాకచ్చేరి, వేదపారాయణం 6.30 గంటలకు సంధ్యా మేళం, రాత్రి 7.30 గంటలకు కుంభ హారతులు, 8.00 గంటలకు పల్లకీ సేవ కార్యక్రమాలు జరిగాయి. పై కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

# స్మార్ట్ మీటర్ల గుదిబండ ప్రజల నెత్తిమీద బండ

- ప్రజలు ఇళ్లలో లేనప్పుడు గోడ దూకి వెళ్లి మీటర్లు బిగిస్తున్నారు
- ఎక్కడ దౌర్జన్యంగా బిగించినా కమ్యూనిస్టులుగా మేము ఎదుర్కొంటాం




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించే చర్యలు తక్షణమే ఆపాలని, పెంచిన కరెంటు చార్జీలు రద్దు చేయాలని, కరెంటు బిల్లులో మోపుతున్న అదనపు భారాలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు సిటీ 11వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ వాటర్ ట్యాంక్ నుండి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కరెంట్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. కరెంట్ ఆఫీస్ లోని లైన్ ఇన్స్పెక్టర్ ఐ.వెంకటేశ్వర్లు రెడ్డికి వినతిపత్రం సమర్పించి స్మార్ట్ మీటర్ల బిగిస్తే అడ్డుకుంటామని సిపిఎం నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి.సూర్యనారాయణ మాట్లాడుతూ.. విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు విద్యుత్ పంపిణీలో ప్రైవేటీకరణకు తొలిమెట్టు అని అన్నారు. కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు,సబ్ స్టేషన్లన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు మోడీ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం చేపడుతున్న చర్యలని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు ప్రజల నెత్తిన గుదిబండ అని ఎవరైనా బిగిస్తే ప్రజలు వాటిని పగలగొట్టమని నారా లోకేష్, పవన్ కళ్యాణ్ అనేక మీటింగ్లలో తెలిపారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ కంపెనీలతో కుమ్మక్కై అదే స్మార్ట్ మీటర్లను బిగించడం సిగ్గు పడాల్సిన చర్యని అన్నారు. ఇప్పటికే కరెంటు బిల్లులు తడిసి మోపెడవుతున్నాయని స్మార్ట్ మీటర్లు బిగిస్తే సామాన్యులకు కరెంటు అందుబాటులో లేకుండా పోతుందని తెలిపారు. తక్షణమే స్మార్ట్ మీటర్లు బిగించే చర్యలు ఆపాలని డిమాండ్ చేశారు. కరెంట్ బిల్లుల్లో వివిధ రకాల పేర్లతో అదనపు భారాలు విధించి భారీగా ప్రజలపై భారాలు మోపుతున్నారని తక్షణమే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మొండిగా, దౌర్జన్యంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తే కమ్యూనిస్టులుగా ప్రజలతో కలిసి అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కమిటీ సభ్యులు ఆవుల పెంచలయ్య, బీపీ నరసింహ, స్థానిక సిపిఎం నాయకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ పరిధిలోని సంక్షేమ వసతి గృహాల్లో విద్యా ర్థుల ఖాళీల భర్తీకి దరఖాస్తు ఆహ్వానిస్తు న్నట్లు ఏఎస్ డబ్ల్యు ఓ రమణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంక్షేమ శాఖ కార్యాలయ పరిధిలో 7 వసతి గృహాలు ఉన్నాయన్నారు. అందులో 700 మంది విద్యార్థులు చేరాల్సి ఉండగా ఇప్పటివరకు399 మంది విద్యార్థులు ప్రవేశం పొంది ఉన్నారన్నారు. 301 విద్యార్థుల ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నామన్నారు వసతి గృహాల్లో మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు చేరవచ్చు అన్నారు. చేరదలచిన విద్యార్థిని విద్యార్థులు సమీపంలోని వసతి గృహ వార్డెన్లను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

యువత ప్రాణాలు తీస్తున్న..

# డ్రగ్స్ మాఫియా !

- చోద్యం చూస్తున్న అధికారులు

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** ప్రశాంతతకు మారు పేరు నెల్లూరు జిల్లా.. ఇది ఒకప్పటి మాట. నెల్లూరులో అన్ని మాఫియాలకు కేంద్రం బిందువుగా నెల్లూరు మారింది. ఇది లోపం ఎవరదన్నది అన్న విషయం పక్కన ఉంచితే.. ఒకప్పుడు ఉద్యమల ఊపిరిగా స్ఫూర్తి రగిలించిన నెల్లూరు దేశంలోనే గుర్తింపు గాంచితే ప్రస్తుతం డ్రగ్స్ మాఫియా కేంద్రంగా మారింది. ఇసుక మాఫియా.. తెల్లరాయి మాఫియా.. రియల్ ఎస్టేట్ మాఫియాలు ఇప్పటికే జిల్లాలో రాజ్యం ఏలుతుండగా ఇప్పుడు యువతే లక్ష్యంగా, సంపాదనే ధ్యేయంగా మెడికల్ షాపులు కేంద్రంగా డ్రగ్స్ మాఫియా చెలరేగిపోతుంది. నెల్లూరు నగరంలో ఎవ్వరినోటా విన్నా.. ఎక్కడ చూసిన డ్రగ్స్.. డ్రగ్స్.. డ్రగ్స్ పేరు కలవర పెడుతుంది. కనిపెంచిన తల్లిదండ్రులను.. పోలీసు అధికారులను.. ఉన్నతాధికారులను.. ఉపాధ్యాయులను.. చివరకు శ్రద్ధగా చదివే విద్యార్థులను సైతం కలవరపెడుతున్న డ్రగ్స్ మహమ్మారి. జిల్లాలో విశృంఖలంగా వేళ్ళూనుకు పోతోంది. ఇలాంటి సమయంలో ఓ చక్కటి తీపికబురు అందరికి వినిపించింది. అధికారాగనానికి మేలుకొలుపులాంటిది. డ్రగ్స్ మాఫియాకు చెంప పెట్టు లాంటి వార్త.. అదే డ్రగ్స్ మహమ్మారి యువతను కాటువేస్తున్న విషయంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం. మాఫియా వ్యాపారానికి ఈ సదస్సు కళ్లెం వేసే దిశగా అడుగులు వేస్తోందని, దానికి ఇదే నాంది అవుతుందాని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ శుక్రవారం స్థానిక వెంగళరావు నగర్ తాతయ్య బడి మున్సిపల్ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, హాజరు, మధ్యాహ్న భోజన సదుపాయం తదితర అంశాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, తరగతి గదులు, విద్యా ప్రమాణాలు, బోధన విధానం, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, క్రీడా మైదానం పరిశీలించి ప్రధానోపాధ్యాయునికి వివిధ సూచనలు జారీ చేశారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలను నివేదించాలని, విద్యార్థుల డ్రాప్స్ లేకుండా అవసరమైన అన్ని చర్యలను చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అవినాష్, పాఠశాల ఉపాధ్యాయులు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పంపిణీ



**బోగోలు, మేజర్‌న్యూస్ :** కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డిరెడ్డి ఆదేశాల మేరకు బోగోలు మేజర్ పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తగా మంజూరు అయిన స్పౌజ్ పెన్షన్ నగదును రూ. 4వేల చొప్పున అర్హులకు అందజేశారు. ఈ కార్యక్రమం బోగోలు మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, బోగోలు టీడీపీ ఇన్చార్జి చిలకపాటి వెంకటేశ్వర్లు, గ్రామ నాయకులు గోచిపోతల సంజయ్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ బాబు, అర్పుతరాజ్ (మాకా), స్థానిక నాయకులు, పంచాయతీ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో శ్రావణ శుక్రవారం పూజలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆలయాల్లో శ్రావణమాసం సందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధలతో శ్రావణ శుక్రవార పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సంతాన లక్ష్మి, పార్వతి పరమేశ్వర ఆలయం, గండిపాలెం మంగమ్మ తల్లి ఆలయం, చౌటపల్లి మహాలక్ష్మమ్మ తల్లి ఆలయాల్లో దేవతా మూర్తులకు సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు ప్రత్యేక పూజలు అలంకరణలు అర్చకులు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి అర్చనలు నిర్వహించుకొని మహా నైవేద్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు.

# అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు

## ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్ళుగా తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆయన శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని 20వవార్డు పరిధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కౌన్సిలర్ సూరాభాస్కరరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో మంత్రి రామనారాయణరెడ్డి, డిఆర్‌డివో మాజీ చైర్మెన్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ సతీష్‌రెడ్డి, పలువురు కార్పోరేషన్లచైర్మెన్‌లతో కలిసి పాల్గొని పలువురు వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్లను పంపిణీ చేశారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ నిర్వాకం వలన ఆర్థికపరిస్థితి బాగులేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపారానుభవంతో అటు అభివృద్ధిని సాధిస్తూనే ఇటు సంక్షేమఫలాలను ప్రజలకు అందిస్తున్నారన్నారు. ప్రతినెలా 1వ తేదీనాడే ఇళ్ళవద్దనే పెన్షన్లు అందిస్తున్నామని మంత్రి ఆనం పేర్కొన్నారు. సూపర్‌సిక్స్ హామీలను అమలు చేస్తున్నామన్నారు. పెన్షన్లు పెంచామని, తల్లికివందనం అమలు చేశామని, ఈనెలలో అన్నదాతసుఖీభవ, మహిళలకు ఉచితబస్‌సౌకర్యం ఇవ్వనున్నామని ఆనం వెల్లడించారు. ఈకార్యక్రమంలో రాష్ట్రప్రభుత్వ సలహాదారు, ప్రభుత్వ సలహాదారు డాక్టర్ గుంద్రా సతీష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, వివిద కార్పోరేషన్ చైర్మెన్లు డాక్టర్ జెడ్ శివప్రసాద్, అబ్దుల్‌అజీజ్, వేములపాటి అజయ్‌కుమార్, ఆర్టీసీ రిజనల్‌చైర్మెన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, ఆనం కైవల్యారెడ్డి, డిసిసిబి చైర్మెన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, ఆర్డీవో భూమిరెడ్డి పావని, కోఆర్డినేటర్, తహశిల్దారు పి.పద్మజాకుమారి, మున్సిపల్ చైర్మెన్ గోపారం వెంకట రమణమ్మ, తెలుగుదేశం నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, దావా పెంచలరావు, పులిమి శైలజారెడ్డి, సుంకర పెంచలచౌదరి, కేతా విజయ భాస్కర్‌రెడ్డి, ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, మెట్టుకూరు కృష్ణారెడ్డి, దేవరాల గంగాధర్ యాదవ్, అబ్బూరు రమేష్‌నాయుడు, తోడేటి వెంకటయ్య, దోర్నాదుల సురేష్‌బాబు, పరిటాల సత్యం, తోట సుబ్బారావు, రావి లక్ష్మీనరసారెడ్డి, కొప్పోలు రమణమ్మ, కొర్రపాటి మంజులా నాయుడు, కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు, మద్దినేని నారాయణ, శాఖమూరు నారాయణ, ఇందూరు వెంకటరమణారెడ్డి, పూనుగుంట ధనుంజయ, కొండ్రెడ్డి రమణారెడ్డి, బాణా శ్రీనివాసులురెడ్డి, బిజెపి నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి, కరటంపాటి సుధాకర్, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, కొప్పోలు రమాదేవి, మహబూబ్‌బాషా, పొడమేకల పెంచలయ్యయాదవ్, గౌస్‌బాషా, శివకోటారెడ్డి, రాజశేఖర్, గంధళ్ళ వేణు, పలువురు అధికారులు, నాయకులు, నిరుద్యోగ యువతీ యువకులు, ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు, సచివాలయాల సిబ్బంది, అన్నిమండలాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ ప్రభుత్వంలోనే..

# పించన్లు మంజూరు అవుతున్నాయి

## ▸ అధికార పార్టీ నాయకులు రాగాల శివకృష్ణ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** టిడిపి ప్రభుత్వ పరిపాలనలోనే అర్హులైన వారికి సామాజిక పింఛన్లు మంజూరు అవుతున్నాయని కృష్ణపట్నం అధికార పార్టీ నాయకులు రాగాల శివకృష్ణ అన్నారు. శుక్రవారం నూతనంగా మంజూరైన సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. భర్త చనిపోయి ఉండగా భార్యకు పింఛను మంజూరు కాగా పింఛన్ సొమ్ములను అధికారుల సమక్షంలో అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో పింఛన్లు మంజూరు చేయడం జరిగింది అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి టిడిపి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు మామిడాల శీనయ్య , రాజేష్, ఏడుకొండలు, చంగయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు

## సన్నువారిపల్లిలో నూతన పించన్లు పంపిణీ

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం భర్త మరణిస్తే భార్యకు (స్పౌజ్) పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో మర్రిపాడు మండలంలో కొత్తగా మంజూరైనా 131 పింఛన్లు ఆయా గ్రామాలల్లో సచివాలయ సిబ్బందితో కలిసి టిడిపి నాయకులు పింఛన్లు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఖాదర్పూర్ పంచాయతీ సన్నువారిపల్లి గ్రామంలో ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆరికట్ల జనార్దన్ నాయుడు, టీడీపీ మాజీ మండల అధ్యక్షులు శాఖమూరి నారాయణ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు గుర్రం నాగేశ్వర్ రావు, సన్నువారిపల్లి టీడీపీ నాయకులు 26వ బూత్ కన్వీనర్ గుమ్మ రవీంద్ర రెడ్డి, దుద్దుగుంట సుబ్బారాయుడు, గంగిరెడ్డి చెన్నకృష్ణారెడ్డి, దుద్దుగుంట రామకృష్ణారెడ్డి, ఎంపిడిఓ కార్యాలయ సీనియర్ సహాయకులు రామ్మోహన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ ఇంతియాజ్ సచివాలయ సిబ్బంది టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.



# బిడ్డలకు వ్యాధినిరోధకశక్తిపెంచేది తల్లిముర్రుపాలు : సీడీపీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పుట్టేబిడ్డలకు తల్లి ముర్రుపాలు అత్యంత ప్రయోజనకరమని, వ్యాధినిరోధకశక్తిని పెంపొందిస్తాయని ఆత్మకూరు అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా, ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పేర్కొన్నారు. తల్లిపాలవారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఐసిడిఎస్ సూపర్ వైజర్ జి.కస్తూరి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్త పి.రాధ ఆధ్వర్యంలో స్థానిక సుందర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సులో వారు పాల్గొని ప్రసంగించారు. వివిద పోషకాహారాల పదార్థాలు, కూరగాయలు, పండ్లుతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను వారు పరిశీలించారు అనంతరం డాక్టర్ అస్మా, సునీలతలు ప్రసంగించారు. ప్రతిఏటాలాగే ఈదపా కూడా జిల్లా ఐసిడిఎస్ పిడి హేనాసుజన్ ఆదేశాల మేరకు అందరికీ తల్లిపాల ప్రాధాన్యతను గురించి అవగాహన పెంపొందించేలా తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలను తమ ప్రాజెక్టు పరిధిలోని గ్రామగ్రామాన, వాడవాడలా నిర్వహిస్తున్నామన్నారు. బిడ్డపుట్టిన వెంటనే గంటలోపు తల్లి ముర్రుపాలను బిడ్డలకు ఇస్తే ఎంతో ప్రయోజనకరం, రోగనిరోధకశక్తి పెరుగుతుందన్నారు. పుట్టిన బిడ్డలకు ఆరునెలల వరకు తల్లిపాలనే ఇస్తే అత్యంత శ్రేష్టం, ఆరోగ్యవంతమని వారుపేర్కొన్నారు. తల్లి గర్భిణీ సమయంలో తగినంతగా పోషకవిలువల ఆహారం తీసుకుంటే బిడ్డలకు సమృద్ధిగా పాలు లభిస్తాయని పేర్కొన్నారు. తల్లిపాలు బిడ్డలకు అమృతం లాంటివని కూడా పేర్కొన్నారు. మహిళలందరూ తప్పకుండా తల్లిపాల ప్రాధాన్యతను గుర్తించి అవగాహన పెంపొందించుకోవాలని, తప్పకుండా పాటించాలని అస్మా, సునీలత కోరారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు సిద్ధం సుధాకర్, పార్వతమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి.కస్తూరి, అంగన్‌వాడీ కార్యకర్తలు పి.రాధ, భవాని, సునీత, సుధారాణి, రమణమ్మ, పద్మ, జి.సుప్రజ, దొరసానమ్మ, ఆశా కార్యకర్తలు పద్మజ, వరలక్ష్మి, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు, కిశోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో మెగా జాబ్‌మేళా విజయవంతం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని ఆంధ్రా ఇంజనీరింగ్‌కాలేజి ఆవరణలో రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో డిఆర్‌డివో మాజీ చైర్మెన్, రాష్ట్ర ప్రభుత్వసలహాదారు డాక్టర్ గుంద్రాసతీష్‌రెడ్డి సహకారంతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధిసంస్థ సౌజన్యంతో, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌ల స్ఫూర్తితో శుక్రవారం నిర్వహించిన మెగా జాబ్‌మేళా విజయవంతంగా సాగింది. విశేష స్పందన లభించింది. అనూహ్యంగా రాష్ట్రంలోనే పెద్ద జాబ్‌మేళాగా జరిగింది. వేలాదిగా నిరుద్యోగ యువతీయువకులు హాజరయ్యారు. 41 కౌంటర్లు ఏర్పాటు చేయగా అక్కడ యువత రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యే గదుల్లో ఆయా కంపెనీల ప్రతినిధులు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. హాజరైన వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా వాహన, భోజన, త్రాగునీటి, ఉపాహార సదు పాయాలను మంత్రి ఆనం ఏర్పాటుచేయించారు. కాలేజి ఆవరణలో ఎటుచూసిని క్రిక్కిరిసిన నిరుద్యోగులు, అధికారులు, వాలెంటీర్లు, ప్రజాప్రతి నిధులు, నాయకులతో కళకళలాడింది. తొలుత ఆనం రామనారాయణరెడ్డి అందరనీ స్వాగతించి అధికారులను సమన్వయం చూస్తే యువత రిజిస్ట్రేషన్, ఇంటర్వ్యూలు జరిగేలా వ్యవహరించారు. శనివారం కూడా ఈమెగా జాబ్‌మేళా కొనసాగనుంది. 90కుపైగా రాష్ట్ర, విదేశీ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. తొలిరోజే 579మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించి నియామకపత్రాలను అందజేశారు. గత 10రోజులుగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేకదృష్టి సారించి నిరంతరం అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులతో సమీక్షలు నిర్వహిస్తూ ప్రతిష్టాత్మకంగా ఈ మెగా జాబ్‌మేళా ఏర్పాటు చేశారు. ఆత్మకూరు నియోజకవర్గంతోపాటు ఉదయగిరి, బద్వేలు నియోజకవర్గాల నుండి కూడా అభ్యర్థులు హాజరయ్యారు. మంత్రి ఆనం తీసుకున్న ప్రత్యేక శ్రద్ధకు, ఆయన కల్పించిన ఈ మహత్తర అవకాశానికి జనాలు జేజేలు పలికారు. అన్నిప్రాంతాల నుండి యువతను ఆయన రప్పించారు. ఆన్‌లైన్ లోనే దాదాపు 3వేలమంది రిజిస్ట్రేషన్ చేయించుకోగా నేరుగా కూడా దాదాపు వెయ్యిమందివరకు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో రాష్ట్రప్రభుత్వ సలహాదారు, ఈజాబ్ మేళాకు కీలకవ్యక్తి డాక్టర్ గుంద్రా సతీష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే సివి.శేషారెడ్డి, వివిద కార్పోరేషన్ చైర్మెన్లు డాక్టర్ జెడ్ శివప్రసాద్, అబ్దుల్‌అజీజ్, వేములపాటి అజయ్‌కుమార్, ఆర్టీసీ రిజనల్‌చైర్మెన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, ఆనం కైవల్యారెడ్డి, డిసిసిబి చైర్మెన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, కార్యక్రమ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో భూమిరెడ్డి పావని, కోఆర్డినేటర్, తహశిల్దారు పి.పద్మజాకుమారి, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి ఖయ్యూం, డిఆర్‌డిఏ పిడి నాగరాజకుమారి, మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు, విదేశీకంపెనీల ప్రముఖులు కన్నన్, శ్రీనివాసన్, మున్సిపల్ చైర్మెన్ గోపారం వెంకటరమణమ్మ, సంగం తహశిల్దారు బి.సోమ్లానాయక్, ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట ఎంపిడివోలు రఫీఖాన్, ఐజాక్‌ప్రవీణ్, ప్రసన్నకుమారి, తెలుగుదేశం నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, దావా పెంచలరావు, పులిమి శైలజారెడ్డి, సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కర్‌రెడ్డి, ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, మెట్టుకూరు కృష్ణారెడ్డి, దేవరాల గంగాధర్‌యాదవ్, అబ్బూరు రమేష్ నాయుడు, తోడేటి వెంకటయ్య, దోర్నాదుల సురేష్‌బాబు, పరిటాల సత్యం, తోట సుబ్బారావు, రావి లక్ష్మీనరసారెడ్డి, కొప్పోలు రమణమ్మ, కొర్రపాటి మంజులా నాయుడు, కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు, మద్దినేని నారాయణ, శాఖమూరు నారాయణ, ఇందూరు వెంకటరమణారెడ్డి, పూనుగుంట ధనుంజయ, కొండ్రెడ్డి రమణారెడ్డి, బాణా శ్రీనివాసులురెడ్డి, బిజెపి నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి, కరటంపాటి సుధాకర్, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, కొప్పోలు రమాదేవి, మహబూబ్‌బాషా, పొడమేకల పెంచలయ్య యాదవ్, గౌస్‌బాషా, శివకోటారెడ్డి, రాజశేఖర్, గంధళ్ళ వేణు, పలువురు అధికారులు, నిరుద్యోగ యువతీయువకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుంది

## వితంతు పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెంకట క్రిష్ణారెడ్డి



**దగదర్తి, మేజర్‌న్యూస్ :** దగదర్తి మండలంలో పుష్కలంగా పంటలకు సాగు నీరు అందుతుండటం పట్ల రైతుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం దగదర్తి మండలం దగదర్తి ఎస్టీ కాలనీలో వితంతు పెన్షన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరి ఇంటికి వెళుతూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటి పెద్ద బిడ్డగా ప్రతి ఒక్కరూ సంతోషగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరికీ అండగా నిలబడుతున్నారని, భర్త చనిపోయిన కుటుంబంలో భార్యలకు పెన్షన్ అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారని కొనియాడారు. ఎన్నో సంవత్సరాల నుంచి పింఛన్లు రాక ఇబ్బంది పడుతున్న మహిళలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో ఈరోజు కావలి నియోజకవర్గంలో 666 మంది మహిళలకు పింఛన్లు రావడం చాలా సంతోషకరమన్నారు. కూటమి ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తోందని, అన్నదాత సుఖీభవ పథకం రైతన్నల కుటుంబాల్లో వెలుగు నింపుతుందని తెలిపారు. మండలాన్ని అభివృద్ధి పదంలో నడపడమే తన ధ్యేయమని తెలిపారు. డిఎం ఛానల్, డిఆర్ ఛానల్ అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, ఇక సాగునీటి కి ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన రోడ్లకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆగిపోయిన అనేక రోడ్లకు అనుమతులు తీసుకొని వచ్చి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. పేదల సేవే తన ధ్యేయమని తెలిపారు. గిరిజన కాలనీలో ప్రతి ఒక్కరికీ ఇంటి కాలనీ, పొలాలకి పట్టాలు ఇచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. ప్రతి పేద కుటుంబానికి భరోసా కలిగించేందుకు కూటమి ప్రభుత్వ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, మండల టీడీపీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి వింజం కొండపనాయుడు, వడ్డే శ్రీనాద్, వడ్డే వినయ్, ఎంపిపి తాల్లూరు ప్రసాద్ నాయుడు, రవి రెడ్డి, అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో ముందుకెళుతున్న ప్రభుత్వం : కన్వీనర్ దేవరాల



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోరి అనేక సంక్షేమ పథకాలతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని మండల టీడీపీ కన్వీనర్ దేవరాల గంగాధర్ యాదవ్ అన్నారు. ఆయన శుక్రవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని డిసిపల్లి గ్రామంలో జరిగిన పింఛన్ల పంపిణీలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు చేసినటువంటి వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. పింఛన్లకు సంబంధించి ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనటువంటి నగదును వృద్ధులకు వికలాంగులకు, ఇతర ఇతర వారికి వేలాది రూపాయలు ఇస్తున్నటువంటి ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఏకంగా ఒక్కసారిగా నాలుగు వేల రూపాయలు పెంచిన ప్రభుత్వం ఒక్క కూటమి ప్రభుత్వమేనని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి అమలు చేసినటువంటి పథకాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. దీంతోపాటుగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి నారాయణరెడ్డి, గ్రామ టీడీపీ నాయకులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ శాఖ ఉద్యోగులకు జిల్లా జడ్జి సన్మానం



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** పదవీ విరమణ చెందిన ఉద్యోగులు పురిణి చంద్రశేఖర్ ఆళ్ల అరుణలకు జిల్లా న్యాయ శాఖ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో పదవీ విరమణసన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొని పదవి విరమణ చేసిన చంద్రశేఖర్, ఆళ్ల అరుణను ఘనంగా సన్మానించారు. చంద్రశేఖర్ 42 సంవత్సరాల నుండి, అరుణ 22 సంవత్సరం నుండి న్యాయశాఖకు చేసిన సేవలను న్యాయమూర్తి కొనియాడారు. చంద్రశేఖర్ పదవీ విరమణ రోజు హైకోర్ట్ వారి ఉత్తర్వులు మేరకు పదోన్నతి కల్పించడం వారికి దేవుడు ఇచ్చిన వరంగా న్యాయమూర్తి కొనియాడారు అలాగే 8వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఇరువురు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగరంలోని న్యాయాధికారులు, జిల్లా పరిపాలనాధికారి నాగరాణి న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్ష- కార్యదర్శులు పి.వి నారాయణరెడ్డి - వెంకట సునీల్, యస్. కె.షఫీ, డి.శివయ్య, వి.వెంకటేశ్వర్లు, శివకుమార్, సురేంద్రబాబు, దినేష్, ఇతర కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈటీవీలో పాడుతా తీయగా కార్యక్రమంలో గాయకుడు మాస్టర్ అజిత్ రామ్ పాటలతో సభికులను ఆనంద పరిచారు. అజిత్ రామును జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారు సన్మానించారు. మొట్టమొదటిసారిగా జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్ష- కార్యదర్శులు అయ్యప్ప రెడ్డి- నాగరాజు పై సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఇరువురు ఉద్యోగుల సేవలను కొనియాడి వారిని సన్మానించారు. న్యాయశాఖ ఉద్యోగుల సంఘం నాయకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం బోగోలు మండలంలోని యాదవపాలెం అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులకు బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు పల్లి ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ.. తల్లులు మొదటి ఆరు నెలలు బిడ్డకు తల్లిపాలు అమృత ఆహారంగా ఉపయోగపడతాయని, శిశువులో ఎదురుదళ వ్యాధి నిరోధక శక్తి పెరిగి వ్యాధులు దరి చేరకుండా ఉండే అవకాశం ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా బాలింతలు గర్భవతులు తీసుకొని ఆరోగ్యాలని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి నరసయ్య, అంగన్వాడి సూపర్వైజర్ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఆటో ద్విచక్ర వాహనం బైక్ ఢీ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం పక్కన పాత నర్సరీ దగ్గర బైక్ ఆటో ఢీ కొట్టుకున్న ఘటన సైదాపురంలో చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు సైదాపురం పొదలకూరు, రోడ్డు పాత నర్సరీ, వద్ద ఆటో బోల్తా పలువురికి గాయాలు క్షతగాత్రులను 108 ద్వారా గూడూరులోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలింపు పొక్కొందల వద్ద ఉన్న ఇండియన్ పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్న ఎన్.ఈశ్వరయ్య అనే వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం సంఘటన పరిస్థితి గురించి ఎస్ఐ కాంతి కుమార్‌ను వివరణ అడగగా ఆటోకు సంబంధించిన వ్యక్తులు స్టేషన్ దగ్గరకు వచ్చారని తెలిపారు. మిగతా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై కాంతి కుమార్ తెలిపారు

# తల్లిపాలు శిశువుల ఆరోగ్యానికి మూలస్తంభం




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** తల్లిపాలు శిశువులకు ఆరోగ్యానికి పునాది వేస్తాయని ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజ తెలిపారు. మండలంలోని సర్వేపల్లి సెక్టార్ పరిధిలోని కంటెపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో ఈరోజు తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం ఆగస్టు 7వ తేదీ వరకు కొనసాగనుంది. ప్రారంభ కార్యక్రమంలో నిర్వహించిన ర్యాలీలో సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడి కార్యకర్త ఎన్. కామాక్షమ్మ, స్కూల్ టీచర్లు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన వెంటనే ఒక గంటలోపు ముదటిపాలు ఇవ్వడం వల్ల శిశువులకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది. తల్లి పాలిచ్చేటప్పుడు పరిశుభ్రత పాటించాలి. మొదటి ఆరు నెలలు తల్లిపాలే ఇవ్వాలి. తేనె, గ్లూకోజ్, నీళు వంటి ఇతర పదార్థాలు ఇవ్వకూడదు, అని వివరించారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి గర్భాశయం, రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధులు దరిచేరవని పేర్కొన్నారు.

# ఆత్మకూరు మెగా జాబ్ మేళాలో వీజీఆర్



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ఆహ్వానం మేరకు ఆత్మకూరులో శుక్రవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరయ్యారు. మంత్రి రామనారాయణరెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా జాబ్ మేళాకు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాజీ డిఆర్డిఓ చైర్మన్ ప్రస్తుత రక్షణ మంత్రి శాస్త్రీయ సలహాదారులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గౌరవ సలహాదారులు, గుండ్ర సతీష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి రామనారాయణ రెడ్డి ఎంతో మంది నిరుద్యోగులకు జాబ్ మేళా ద్వారా ఉపాధి కల్పించడం అభినందనీయమన్నారు. ఆయన నేతృత్వంలో పెద్ద ఎత్తున నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించడం శుభ పరిణామం అన్నారు ఇటువంటి జాబ్ మేళాలను విద్యార్థులు నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పెన్షన్ల పంపిణీ ప్రక్రియ 100 శాతం పూర్తి చేయండి

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ ప్రక్రియను నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రతి ఒక్క వార్డు సచివాలయ పరిధిలో 100శాతం పూర్తి చేయాలని కమిషనర్ వైఓ నందన్ ఆదేశించారు. స్థానిక 36వ డివిజన్ బ్రహ్మానందపురం, అంబేద్కర్ నగర్ ప్రాంతాలలో పెన్షన్ పంపిణీ ప్రక్రియలో కమిషనర్ పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ మొత్తాలను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఐవిఆర్ ఫోన్‌కాల్ ద్వారా పెన్షన్ దారుల అభిప్రాయ సేకరణలో వారు తెలియజేసే సంతృప్తి స్థాయిని పరిగణలోకి తీసుకుంటారని, కావున పెన్షన్ లబ్ధిదారులతో వినయపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. 27 మంది జోనల్ ఇన్చార్జీలు తమకు కేటాయించిన సచివాలయాలలో పెన్షన్ పంపిణీ ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. 300 మీటర్ల దూరానికి పైన ఉన్న గృహాలకు చేరుకోలేని కారణాలను యాప్‌లో ఎంచుకొని అప్లోడ్ చేయాలని సూచించారు. అనంతరం స్థానిక మైపాడు గేటు జాఫర్ సాహెబ్ కెనాల్ ప్రాంతంలో జరుగుతున్న



స్మార్ట్ స్ట్రీట్ వెండర్ పనులను అధికారులతో కలిసి కమిషనర్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రహంతు జానీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రఘురాం, సిబ్బంది పాల్గొన్నారు.

# పదవి విరమణ చేస్తున్న పోలీసులకు ఆత్మీయ ఘన వీడ్కోలు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు సుదీర్ఘకాలం సేవలందించి పదవి విరమణ చేస్తున్న పలువురు పోలీసు అధికారులకు శుక్రవారం ఆత్మీయ ఘన వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్. సౌజన్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందిన ఏఏఓ ఎస్‌కె ఖతీజా బేగం, ఎస్ఐ వీసీ సుబ్రమణ్యం, ఏఎస్ఐ జిపిపి. రామరాజు, ఏఎస్ఐ డి.హరేంద్రబాబు, ఏఎస్ఐ పి.జనార్దన్ శ్రీనివాస్, ఏఆర్ ఎస్ఐ వి.శ్రీహరి, ఏఆర్ఎస్ఐ. ఎస్‌కె షౌకత్ భాష, ఏఆర్ఎస్ఐ సి.చంద్రశేఖర్ రెడ్డిలను వారు పోలీస్ డిపార్ట్మెంట్‌కి చేసిన సేవలు గురించి ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారిని కొనియాడారు. అనంతరం వారిని సతి సమేతంగా ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏఎస్పి మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ప్రతినిత్యం సవాలు లతో కూడుకున్నది. ఇతర ప్రభుత్వ శాఖల కంటే పోలీస్ శాఖలో పదవి విరమణ అనేది ప్రత్యేకమైనదని, సుదీర్ఘకాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవీ విరమణ పొందడం అభినందనీయమని, ఎంతో నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ఆమె తెలియజేశారు. సుదీర్ఘకాలం పాటు పోలీసు శాఖలో పని చేసి, ఆరోగ్యంగా పదవీ విరమణ పొందడం చాలా అదృష్టమని,వృత్తి బాధ్యతలలో పదవీ విరమణ అనేది సహజమని, మీరు ఇంత నిబద్ధతగా విధులు నిర్వర్తించడానికి వెనక మీ కుటుంబ సభ్యుల తోడ్పాటు ఎంతో ఉందని, వారి తోడ్పాటు వల్లనే మీరు ఇంత విజయవంతంగా మీ సర్వీసును పూర్తి చేశారని తెలిపారు. పదవి విరమణ చెందిన మీరు ఎప్పటికీ మా కుటుంబ సభ్యులేనని ఏ సమస్య ఉన్నా, ఏ సహాయం కావాలన్నా తనను స్వయంగా సంప్రదించవచ్చని, తమకి సహాయం అందించడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. అదేవిధంగా పదవి విరమణ పొందాక ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, వ్యయమ క్రియలు, పుస్తక పఠనం వంటి ఆసక్తిగల అలవాట్లను అలవర్చుకోవాలని, కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపడానికి కేటాయిస్తూ, ఆరోగ్యంపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె సూచించారు,పదవీ విరమణ పొందిన సిబ్బంది యొక్క కుటుంబ వివరాలను, పిల్లల చదువులు, ఉద్యోగ స్థితిగతులను గురించి ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు మద్దిపాటి ప్రసాద్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో వారి అనుభవాలను పంచుకుంటూ, భావద్వేగానికి లోనై పోలీస్ శాఖను విడిచి వెళుతున్నందుకు ఎంతో బాధగా ఉందని వారి యొక్క భావాన్ని వ్యక్తపరిచారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న అడిషనల్ ఎస్పీకి పోలీస్ అసోసియేషన్ తరపున ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ డిఎస్పి సింధు ప్రియా, రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు, ఎస్బీ డిఎస్పి శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పి చంద్రమోహన్, ఏవో చంద్రమౌళి, ఆర్ఐ వెల్ఫేర్, ఎస్ బి-1 సిఐ, డిటిసి సీఐ, పిసిఆర్ సీఐ, ఎస్సీ, ఎస్టీ సెల్ సీఐ, పోలీస్ అసోసియేషన్ సభ్యులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందుతున్న వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వాల్టా చట్టానికి తూట్లు.. ఆరు అక్రమ డీబోర్లు ఏర్పాటు

## రైతుల ఫిర్యాదు మేరకు రెవెన్యూ శాఖ పరిశీలన

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ పట్టా స్థలంతో పాటు ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఏర్పాటుచేసిన ఆరు డీబోర్లను రెవిన్యూ శాఖ అధికారులు శుక్రవారం పరిశీలించారు. కృష్ణపట్నం పోర్టు రోడ్డు మార్గంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయం వెనుక భాగాన ప్రైవేటు లేఔట్‌లో ఈ బోర్లు నిర్మాణం జరిగింది. భూగర్భ జలాలు కలుషితం కావడంతో సమీప రైతులు ఈ బోర్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రెవెన్యూ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ముత్తుకూరు గ్రామపంచాయతీలో పొలాలు సాగు చేస్తూ కృష్ణపట్నం గ్రామపంచాయతీ గోపాలపురం కు చెందిన రైతుతోపాటు చలివేంద్రం రైతులు రెవిన్యూ శాఖ అధికారులను కలిశారు. తాసిల్దార్ స్వప్నకు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించారు. ఫీల్డ్ సర్వే చేసి నివేదిక ఇవ్వాలని



వీఆర్వో రమణయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుధీర్ ఆదేశించగా రైతుల సమక్షంలో 130 అడుగుల్లో ఉన్నటువంటి డి బోర్లను రెవెన్యూ అధికారులు చూశారు. పట్టాస్థలంలో నాలుగు ప్రభుత్వ స్థలంలో రెండు ఉన్నట్లు అధికారుల పరిశీలనలో తేలింది. ఈ సందర్భంగా రైతులు రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. ఒకవైపు ప్రభుత్వాలు డి బోర్లు ఏర్పాటు చేయకూడదని చెబుతూ అనుమతులు కూడా ఇవ్వకుండా ఉంటే అక్రమంగా అధికారులను పట్టించుకోకుండా లోతైన బోర్లు ఏర్పాటు చేశారని దీనివల్ల పంట పొలాలు సాగు సమస్య వస్తు త్రాగునీరు సమస్య కూడా వస్తుందని వెంటనే బోర్లు తొలగించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల చెప్పిన విషయాలను రెవెన్యూ అధికారులు నమోదు చేసుకున్నారు. అక్రమంగా డీ బోర్లు నిర్మాణం జరిగిందని రెవెన్యూ శాఖ అధికారులు గుర్తించారు. ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని అధికారులు రైతులకు చెప్పారు. నివేదికను తాసిల్దార్ కు అందజేసినట్లు రెవెన్యూ అధికారులు తెలియపరిచారు. కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం

మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583

# కలవరపెడుతున్న డ్రగ్స్

▶ జిల్లా జడ్జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉన్నతాధికారులతో అవగాహన



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉన్నతాధికారులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ శనివారం 11 గంటలకు జిల్లా కోర్టు ప్రాంగణంలో గల జిల్లా న్యాయ సేవా సదన్ డ్రగ్స్‌పై అవగాహన కల్పించేందుకు సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ వల్ల కలుగుతున్న అనర్థాలు, పెడద్రోవ పడుతున్న యువత వాటి నివారణ మార్గాలు అందుకోసం చేపట్టాల్సిన తక్షణ చర్యలు తదితర అంశాలపై ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాన్ (డ్రగ్స్ అవేర్నెస్ అండ్ వెల్నెస్ నావిగేషన్) యూనిట్ సభ్యులు డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ నెల్లూరు, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ నెల్లూరు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మునిసిపల్ కార్పొరేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జిల్లా పరిషత్ ఆఫీస్ జిల్లా విద్యాశాఖ అధికారి నెల్లూరు ,జిల్లా విద్యాశాఖ అధికారి తిరుపతి డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ నెల్లూరు డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ తిరుపతి అడిషనల్ డిస్టిక్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యూనిట్ నెల్లూరు అడిషనల్ డిస్టిక్ సూపరిం టెన్డెంట్ ఆఫ్ పోలీస్ స్పెషల్ జువెనైల్ పోలీస్ యూనిట్ తిరుపతి డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ తిరుపతి చీఫ్ డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్ నెల్లూరు చీఫ్ డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్ తిరుపతి డిస్ట్రిక్ట్ డ్రగ్ కంట్రోల్ ఆఫీసర్ నెల్లూరు డిస్ట్రిక్ట్ డ్రగ్ కంట్రోల్ ఆఫీసర్ తిరుపతి డాక్టర్ సుభాని అసిస్టెంట్ ప్రొఫెసర్ సైకియాట్రిస్ట్ నెల్లూరు ప్రభుత్వ వైద్యశాల సీనియర్ న్యాయవాదులు డి.శివకామేశ్వరి ఆర్ రవితేజారెడ్డి, పేరా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొంటారని న్యాయమూర్తి తెలిపారు.

## తల్లిపాలు బిడ్డలకు అమృతం లాంటివి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** తల్లిపాలు బిడ్డలకు అమృతం లాంటివని అంగనవాడి ప్రాజెక్టు అధికారిణి సునీత పేర్కొన్నారు. ఆమె శుక్రవారం మండలంలోని గుడి నరవ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లులు తమబిడ్డ పుట్టిన వెంటేనే ముర్రుపాలు తాగించాలన్నారు. వాటిలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందన్నారు. డబ్బా పాలను చిన్నారులకు ఇవ్వడం ద్వారా ఆరోగ్యపరమైన సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కనీసం 6నెలల వరకు బిడ్డకు తల్లిపాలనే తాపించాలన్నారు. ఈ వారోత్సవాలు ఈనెల ఏడో తేదీ వరకు జరుగుతాయన్నారు. అనంతరం తల్లిపాల ఆవశ్యకతపై వివరించారు.

# రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తున్న జగన్

- మాఫియాలబ్యాచ్‌లతో అరాచకాలకు యత్నం
- వైసీపీ కనుమరుగు ఖాయం
- 11సీట్లకే సరిపెట్టినా జ్ఞానోదం సున్నా
- మంత్రి ఆనం తీవ్రంగా ధ్వజం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఓటమి అక్కసుతో అరాచాకాలను సృష్టించేందుకు, గంజాయి, దోపిడీల,పైశాచిక బ్యాచ్‌లతో అరాచకాలను సృషించేవిధంగా వైసిపినేత జగన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని, ప్రజలు 11సీట్లకే పరిమితం చేసినా జ్ఞానోదయం కాలేదని, ఆయన వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, ఇలాగే కొనసాగితే ఆయన రాజకీయాలకు చెల్లుచీటీ ఖాయమని, వైసిపి కనుమరుగు ఖాయమని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తి విరుచుకుపడ్డారు. శుక్రవారం ఆయన ఆత్మకూరులో విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ వైసిపి అధినేత, ఇతర నేతలపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. తాను నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నానని, ఎన్‌టిఆర్, వైఎస్‌ఆర్, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డిల మంత్రివర్గంలో పనిచేశానని, ఇపుడు చంద్రాబాబు నాయుడు మంత్రి వర్గంలో ఉన్నానని, ఎన్నడూ జగన్‌లాంటి నేతను, రాజకీయాలను చూడలేదన్నారు. ప్రతిపక్ష నేత దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, తమ అధినేతలపై అవాకులు, చవాకులు, అవాస్తవాలతో విమర్శలు చేస్తున్నారని, అసలు ఆయనకు ఆ లర్హత ఉందా అని ఆనం ప్రశ్నించారు. రాజకీయాలను జగన్‌రెడ్డి, తన పార్టీనేతలతో స్వార్ధపూరిత, దోపిడీ,మాఫియా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రాజకీయాలు సామాజికసేవకు వినియోగించాలన్నదే తాము నేర్చుకున్నామన్నారు. జగన్ పోకడలతో అరాచకరాజకీయాలతో గత ఐదేళ్ళలో రాష్ట్రం విధ్వంసకరమైందని, ఆర్ధికంగా, అభివృద్ధిలో ఘోరంగా వెనుకబడిందని, మాఫియాల, గంజాయిబ్యాచ్, కబ్బాదారుల, దోపిడీల రాజ్యం కొనసాగిందని, ఓటమి అక్కసుతో నేడు రాష్ట్రంలో అరాచకాలను సృష్టించే యత్నంలో ఉన్నారని ఆయన దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ఇంతటి ఘోరమైన పరిస్థితులను అధిగమిస్తూ అభివృద్ధి, సంక్షేమ సాధిస్తూ, హామీలు అమలు చేస్తూ ఏడాదిలోనే ప్రజలంతా సంతోషపడుతుంటే ఈపరిస్థితికి విఘాతం కల్గించాలని, అల్లర్లు సృష్టించాలని, జగన్ యత్నిస్తున్నారన్నారు. శ్రీకృష్ణుని జన్మస్థానం తప్పదన్న పరిస్థితితో జగన్ ఇలాంటి ఘోరాలకు పాల్పడుతున్నారని, రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కల్పించాలని, అసాంఘిక రాజకీయాలు చేయాలని యత్నిస్తున్నారని, నేరస్థులు, కబ్జాదారులు, బూతుపురాణాలు కల్గినవారు, మాఫియాదారులను పరామర్శించడంతో ప్రజలకు ఏం సందేశమివ్వాలనుకుంటున్నావు అంటూ ఆనం ప్రశ్నించారు. జగన్‌వైఖరి వలన ఆచితూచి మాట్లాడే తనలాంటివారు కూడా స్పందించే పరిస్థితి కల్పించారన్నారు. నెల్లూరుకు వచ్చిన జగన్‌కు జెడ్‌ప్లస్ భద్రత కల్పించి అధికబందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనాయప్రమాదాలు జరుగకుండేలా చర్యలు తీసుకుంటే జగన్ ఏదేదో మాట్లాడుతున్నారని, తాము అధికారంలోకి వస్తే పోలీస్‌అధికారుల అంతుచూస్తానని, రిటైర్‌అయినా సప్తసముద్రాల ఆవల ఉన్నా పట్టుకొచ్చి ఏదో చేస్తామంటూ బెదిరింపులు చేయడం హాస్యస్పదంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వస్తామనే కలలు కల్లలేనని ఆనం పేర్కొన్నారు. ప్రజలు జగన్ దారుణ,భయానక రాజకీయాలను గమనిస్తున్న ప్రజలు వాస్తవాలు అర్ధంచేసుకోగలరని, రానున్న రోజుల్లో మరింతగా బుద్ధిచెప్పడం తధ్యమని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఉన్నతచదువులు చదివానంటావు ఏం భాసవాడుతున్నావు జగన్ అని ఆయన ప్రశ్నించారు. సంస్కారం లేదా, ప్రజాస్వామ్య విలువలు తెలియవా అని కూడా ఆయన ప్రశ్నించారు. తమ కూటమి ప్రభుత్వం అన్ని హామీలను నెరవేరుస్తుందని, అన్నిప్రాంతాల్లో అభివృద్ధి సాధిస్తుందని, ప్రజలకు బాగా తెలుసని ఆయన పేర్కొన్నారు. జగన్‌వైఖరి చూస్తే ఇలాంటి నేత రాజకీయాల్లో ఉండడం అత్యంత దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో అనేక పార్టీలున్నా వైసిపికి మాత్రమే విలువలు లేవని ఆయన అభిప్రాయపడ్డారు. సిఎంగా ఐదేళ్ళు ప్రజలు అవకాశమిస్తే అభివృద్ధి శూన్యం కాగా విధ్వంసాలు, దోపిడీలు, భూకబ్జాలు, శ్యాండ్‌ల్యాండ్‌మైన్ మాఫియాల రాజ్యంగా సాగించారని, మోసపోయామంటూ ప్రజలు కనీసం ప్రతిపక్షహోదాకూడా లేకుండా 11సీట్టిచ్చినా ఇంకా జ్ఞానోదయం కాలేదా అని అనం ప్రశ్నించారు. అహిళలను అవమానించేవారిని, దోపిడీలకు, అవినీతికిపాల్పడినవారిని పరామర్శించేవాడివి అంతటితో వెళ్ళకుండా అత్యంత అభ్యంతరకరమైన భాషతో తమనేతలపై అబద్దాల విమర్శిలు చేస్తావా, ప్రజలు గమనిస్తున్నారులే అని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈసమావేశంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఆనం కైవల్యారెడ్డి, డిసిసిబి చైర్మెన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, తెలుగుదేశం నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఆర్.ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అనధికార లేఔట్‌లో ప్లాట్ల యజమానులకు చట్ట బద్ధహక్కులు కల్పించే ఎల్ఆర్ఎస్ పథకం అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వైఓ నందన్ సూచించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, ఎల్టిపీలు, బిల్డర్లు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి సందేహాలు, ఫిర్యాదులు, తదితర అంశాల గురించి అవగాహన కల్పించేందుకు ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్నామని తెలిపారు. అనధికార లేఔట్‌లోని ప్లాట్ల యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం క్రమబద్ధీకరణ పథకం ఎల్ఆర్ఎస్ 2020ను సవరిస్తూ ప్రభుత్వం తాజాగా జీవో నెంబర్ ఎంఎస్‌నెం 134 రు, తేదీ 26-07-25 ప్రకారం ఉత్తర్వులను జారీ చేసిందని తెలిపారు. తాజా ఉత్తర్వుల ప్రకారంగా ఈ ఏడాది జూన్ నెల 30వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలు చేసిన ప్లాట్లు క్రమబద్ధీకరణకు అర్హత కలిగి ఉన్నాయని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను కొత్త నిబంధనల ద్వారా అనుమతించవచ్చని కమిషనర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ హిమబిందు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్, బిల్డర్లు, లైసెన్సుడ్ టెక్నికల్ పర్సన్స్, టీ.పీ.బి.వోలు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయాలలో ప్రజలకు అందుబాటులో ఉండండి : కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాలలో విధుల నిర్వహణ సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కమిషనర్ వార్డు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. స్థానిక 32/2 ఎన్.బి.టి కాలనీ వార్డు సచివాలయాన్ని కమిషనర్ వైఓ నందన్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని ఇన్స్ట్రక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, పిజిఆర్ఎస్ రిజిష్టరులతోపాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా సచివాలయంలో పెండింగులో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయాల కార్యదర్శులకు కమిషనర్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులను నిర్దేశించిన సమయానికి పూర్తి చేసి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆస్థి పన్ను, తాగునీటి పన్నుల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు.

## ఆరోగ్య కేంద్రానికి వీధి దీపాలు ఏర్పాటు చేయండి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సిబ్బంది పలువురు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. వైద్యశాలకు వచ్చేటువంటి సిబ్బంది, రోగులు రాత్రి సమయంలో వెలుగు లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. చీకటి సమయంలో రెండు వైపులా కంప కర్ర చెట్లు ఉండడంతో విషసర్పాల సంచారం ఉంటుంది ఎప్పుడు ఎలాంటి పరిస్థితి ఏర్పడుతుందో అని భయంగా రావలసిన పరి స్థితి ఉంటుందని సిబ్బంది తెలుపుతున్నారు. అంతేకాకుండా రోగులు కూడా రాత్రి సమయంలో అత్యవసరంగా వైద్యశాలకు రావాలంటే ఇబ్బం దికరంగానే ఉంటుందని సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాల సౌకర్యం ఏర్పాటు చేసినట్లయితే సౌకర్యవంతంగా ఉంటుందని పలువురు భావిస్తున్నారు.

## హోమియో సంజీవని పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** హోమియో సంజీవని పుస్తకావిష్కరణ ఇనమడుగు ప్రభుత్వ హోమియోవైద్యులు డా వి.కరుణాకర్ రచించిన పుస్తకాన్ని కోవురు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేతులమీదగా ఆవిష్కరించబడింది ఈ కార్యక్రమం ఇనమడుగు గ్రామములో జరిగింది. రచయత కరుణాకర్ హోమియోపట్ల ఉన్న మక్కువతో తన అనుభవాలను అందరికి ఉపయోగ పడాలనే తపనతో హోమియోపతి అందరికి అర్ధమయ్యాల్లా రచించారని హోమియోపతిలో చాలమటుకు రోగాలు శాశ్వతంగా తగ్గుతాయని వివరించారు. కోవురు మండల టిడిపి అధ్యక్షల వారు కోల్లారెడ్డి సుధాకర్ రెడ్డి హోమియోపతి సేవలు ఈ డాక్టర్ ద్వార బాగ అందుతున్నాయని రోగాలు కూడా బాగ తగ్గుతున్నాయని వచ్చిన కొద్దికాలంలోనె డాక్టర్ కరుణాకర్ మంచి పేరు తెచ్చుకున్నారని ఈ పుస్తకం కూడా మీ చెతులమీదగ అవిష్కరించలని మా దృషికి తీసుకోచ్చారని చెప్పటమె కాకుండా పుస్తకావష్కరణలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు అందుకు డాక్టర్ ప్రశాంతిరెడ్డికి ప్రత్యేకించి మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు అలానె సుధాకర్ రెడ్డికి ఈ కార్యక్రమములో పాల్గొన్న పెన్నా డెల్టా చైర్మన్ గోపి రెడ్డికి కూడా మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ పుస్తకం హోమియోపతి పట్ల అవగాహన కల్పించడమె కాదు ప్రాక్టిషనర్స్ కూడా ఉపయోగపడేలా రోగాల వివరాలు వాటిని తగ్గించె మందులను ఏలా వాడాలోసూచించారు.

# తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ప్రారంభం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీ ఇందిరానగర్ గ్రామంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి సిడిపిఓ సిహెచ్ పద్మజాకుమారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు ఈ ఏడాది తల్లిపాలకు మద్దతునిచ్చే స్థిరమైన వ్యవస్థలను ఏర్పాటు చేసి తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యతనిద్దాం అనే నినాదంతో ప్రపంచ తల్లిపాల వారోత్సవంను నిర్వహించుకుంటున్నామని తెలిపారు. తల్లిపాలు బిడ్డలకు చాలా సురక్షితమైనవని అంతేకాకుండా రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. బిడ్డ పుట్టిన వెంటనే అరగంట లోపల తల్లిపాలు ఇవ్వాలని తెలిపారు తల్లి పాలు ఇవ్వడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ పాలిచ్చే తల్లులకు రొమ్ము క్యాన్సర్ ప్రమాద స్థాయి తగ్గిస్తుందని గర్భాశయం అండాశయంలో క్యాన్సర్‌ను నిరోధిస్తుందని కణజాలంలో ఈస్ట్రోజన్ తక్కువగా ఉత్పత్తి కావడంతో ఈ పరిస్థితి ఏర్పడుతుందన్నారు ముర్రుపాలు బిడ్డకు తాపించడం వల్ల తల్లి బిడ్డకు ఎముకల వ్యాధి నియంత్రణకు దోహదపడతాయని తెలిపారు. నవజాత శిశువు జన్మించిన తర్వాత తల్లికి వచ్చే ముర్రుపాలు బిడ్డకు తప్పక



తాగించాలన్నారు అందులో ఎన్నో పోషకాలు విటమిన్లు ఉంటాయని పిల్లల ఎదుగుదలకు తల్లిపాలు శ్రేష్టమని తెలిపారు. చిన్నారుల్లో రోగనిరోధక శక్తిని పెంచే గుణం తల్లిపాలలో ఉందన్నారు ఊబకాయం కూడా నిరోధించడమే కాకుండా మెదడు చురుకుగా పనిచేసే విధంగా తల్లిపాలు దోహదపడతాయని తెలిపారు. బిడ్డకు తల్లిపాలు ఆరోగ్యప్రదాయంగా పనిచేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ షకీలా సర్పంచ్ రోడ్డా వెంగమ్మ అంగన్వాడీ కార్యకర్త విజయలక్ష్మి రాధా సుజాత చెన్నమ్మ శుభ రత్నమ తల్లులు చిన్నారులు తదితరులు ఉన్నారు.

# 40 యేళ్లుగా ఇళ్ల స్థలం లేదు.. ఈ ప్రభుత్వంలోనైనా ఇవ్వండి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** 40 సంవత్సరాలగా దొరువులపాలెం గ్రామపంచాయతీ మిట్టపాలెం గ్రామానికి చెందిన దళిత కుటుంబాలకు ఇళ్ల స్థలాలు మంజూరు కాలేదని టిడిపి ప్రభుత్వంలో అయినా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పంటపాలెం సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు మునుకూరు మురళీధర్ రెడ్డి తాసిల్దార్ స్వప్నకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన దళితుల సమక్షంలో పేదలు తరఫున తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చి సమస్యను తెలియపరిచారు. సుమారు 30కుటుంబాలు 40 సంవత్సరాల నుంచి సొంత ఇల్లు లేక సమస్యలతో బాధపడుతూ ఒక ఇంటిలోనే ఇంటిలో రెండు, మూడు కుటుంబాలు నివసిస్తున్నట్లు తాసిల్దార్ కు తెలియపరిచారు. ఈ విషయాన్ని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి తెలియజేశామని ఆయన ఆదేశాల మేరకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సాగునీటి సంఘం అధ్యక్షులు కోరారు. ఈపూరు బిట్-1ఏలో సర్వేనెంబర్ 907లో ఎకరా 72 సెంట్లు ప్రభుత్వ భూమి ఉన్నట్లు తెలియపరిచారు. ఆక్రమించుకున్న వారి నుండి విడుదల చేసి పేదలకు పంచి పెట్టాలన్నారు. తాసిల్దారు వెంటనే స్పందించారు. ఫీల్డ్ లోకి వెళ్లి నివేదిక ఇవ్వాలని మండల సర్వేయర్ మస్తాన్ ను ఆదేశించగా ఆయన వెంటనే సర్వే చేసి తగిన నివేదికను తహసిల్దార్‌కు ఇచ్చారు. దళితులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని తాసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇది నాకు జీవితాంతం మరిచిపోలేని గౌరవం : బీజేపీ కార్యకర్త చిలకా ప్రవీణ్ కుమార్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** 'ఒక బీజేపీ కార్యకర్తగా, నేను వ్యక్తిగతంగా ఎదుర్కొన్న విషాద సమయంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పంపిన శోకసంతాప లేఖ నాకు మానసికంగా ఎంతో బలాన్నిచ్చింది. ఇది కేవలం ఒక లేఖ కాదు, నాకు వచ్చిన అత్యంత గౌరవమైన గుర్తింపు. ఈ గౌరవాన్ని నేను జీవితాంతం గుర్తు పెట్టుకుంటాను,' అని బీజేపీ కార్యకర్త చిలకా ప్రవీణ్ కుమార్ భావోద్వేగంగా పేర్కొన్నారు. చిలకా రాధికా, ప్రవీణ్ కుమార్ భార్య ఇటీవల అకాల మరణం చెందగా, ఈ విషాద సమయంలో పీయూష్ గోయల్ స్వయంగా సంతాప లేఖ పంపడం బీజేపీ నాయకత్వం కార్యకర్తల పట్ల కలిగిన మానవీయతకు ఆత్మీయతకు నిదర్శనమని ఆయన తెలిపారు. లేఖలో కేంద్ర మంత్రి మా కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. 'ఈ భరించలేని లోటును తట్టుకునే ధైర్యాన్ని దేవుడు మీకు ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను' అని పేర్కొంటూ, పెద్దకర్మ రోజున వ్యక్తిగతంగా హాజరు కావాలన్న తపన ఉన్నప్పటికీ, అధికారిక బాధ్యతల వల్ల రాలేకపోయిన విషయాన్ని ఎంతో హృద్యంగా తెలియజేశారు. ఆ మాటలు నన్ను ఎంతో తాకాయి,' అని అన్నారు. 'ఈ లేఖ నా బాధను పంచుకున్నట్టుగా, నాకు ఒక కుటుంబ సభ్యుడిలా తోడుగా నిలిచినట్టుగా అనిపించింది. ఇదే బీజేపీ విశిష్టత. పార్టీ అంటే కేవలం ఓ సంస్థ కాదు, అది ఒక కుటుంబం. కార్యకర్తలు పార్టీకి పునాదులు. వారి కష్టసుఖాల్లో పార్టీ నాయకత్వం అండగా ఉంటుందని ఈ సంఘటన మరోసారి నిరూపించింది,' అని ప్రవీణ్‌కుమార్ తెలిపారు. 'పీయూష్ గోయల్ గారిలాంటి కేంద్ర మంత్రుల నుంచి ఒక కార్యకర్తగా నాకు లభించిన ఆదరణ, నా బాధను పంచుకున్న మానవతా దృక్పథం, పార్టీని చూసే నా దృక్పథాన్ని మరింత బలపరిచింది. 'కార్యకర్తలు కేవలం ఓటు యంత్రాలు కాదు-వారు బీజేపీ కుటుంబంలోని కీలక సభ్యులు' అనే తత్వం ఈ లేఖలో ప్రతిఫలించింది. ఇటువంటి ఆదరణ నాకు జీవితాంతం ప్రేరణగా నిలుస్తుంది,' అని భావోద్వేగంతో చెప్పారు.

# ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ



### బీరు బాటిల్స్‌తో దాడి రక్త గాయాలు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం చాకలి కొండ గ్రామంలో ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ జరిగి మాట మాట పెరిగి బీరు బాటిల్తో దాడి చేసుకోవడంతో ఇద్దరికీ రక్త గాయాలయ్యాయి వెంటనే వారిని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకుని వచ్చి చికిత్స చేయించారు సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు వైద్యశాలకు చేరుకొని దాడి జరిగిన సమాచారాన్ని సేకరించారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు చాకలిగొండ గ్రామానికి చెందిన సిహెచ్ మాధవ శుక్రవారం మధ్యాహ్నం గ్రామానికి సమీపంలో గ్రౌండ్ వద్దకు వెళ్లడంతో అక్కడ బత్తిని వారి పల్లి కి చెందిన కాకర్ల మురళి మద్యం సేవిస్తున్నారు. మాధవ్ కూడా మద్యం సేవించి ఉండటంతో గతంలో వీరిద్దరి మధ్య జరిగిన వాగ్వివాదం గుర్తుతెచ్చుకొని మాట మాట పెరిగి ఒకరిపై ఒకరు బీరు బాటిల్‌తో దాడి చేసుకున్నట్టు సమాచారం. దాడిలో గాయపడిన వారికి ప్రభుత్వ వైద్యులు చికిత్సను అందించారు. ఈ విషయంపై వింజమూరు ఎస్ఐ వీర ప్రతాప్ దాడి జరిగిన సంఘటన విషయంపై సమగ్ర విచారణ జరుగుతున్నట్టు తెలిపారు.

## ప్రాథమిక పాఠశాలను తనిఖీ : ఎంఈఓ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గండిపాలెం ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఉదయగిరి మండల విద్యాశాఖాధికారులైన తోట శ్రీనివాసులు, టి.వెంకటేశ్వర్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గండిపాలెం మెయిన్ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలిస్తూ బోధనోపకరణ సామాగ్రిని వినియోగిస్తూ విద్యార్థులకు బోధన చేసిన ఎడల వారు త్వరగా అవగాహన చేసుకునేందుకు మరియు వారిలోని త్వరగా అంతర్గత సామర్థ్యాలు నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని తెలియజేశారు. తదుపరి కీర్తిశేషులు రెడ్డి బత్తిన పరంధామయ్య గారి సంవత్సరికం సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన శుభ్ దిన్ భోజన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల యొక్క అన్ని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు షేక్ గాజుల షాహిదా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండలంలో నూతన ఫించన్ల పంపిణీ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని మర్ల పూడి పంచాయతీ పరిధిలో నూతనంగా మంజూరు అయిన పెన్షన్ దారులకు భర్తలు చనిపోయిన భార్యలకు తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వరదబండి వెంకటేశ్వర్లు రెడ్డి, ఎంపీడీఓ రవీంద్ర బాబు చేతులు మీదుగా పెన్షన్ ఇవ్వడం జరిగింది. పెన్షన్ దారులు సంతోషంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి నియోజకవర్గం ఎమ్మెల్యే కురుగుండ్ల రామకృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజెశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, నాయకులు, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## ఉదయం 6 గంటలకే ఎన్టీఆర్ ఫించన్లు పంపిణీ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఉదయం 6 గంటలకే నాయకులు.. అధికారులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమం శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సారథ్యంలో అవ్వ తాతలకు ఒకటో తేదీ ఉదయాన్నే పెన్షన్లు అందజేస్తూ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. గత ప్రభుత్వ పాలనలో లబ్ధిదారులు పెన్షన్ల కోసం పడరాని పాట్లు పడే వారన్నారు. సంక్షేమ పథకాల అమలులో చంద్రన్న నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారన్నారు. గత ప్రభుత్వ పాలనలో అమ్మ వడిపథకం ద్వారా కుటుంబంలో ఒక్కరికే ప్రభుత్వ పథకం అమలు జరిగేదని, అదే చంద్రన్న పాలనలో ఎంతమంది చిన్నారులు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేశారన్నారు. రాష్ట్రంలోని అక్కచెల్లెలందరికీ ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసి, ఎన్నికల హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పిఫోర్ తో రాష్ట్రంలో అన్ని కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలో సింగమనేని మనోజ్, శ్రీనివాసులు, కావలి ప్రభాకర్, టీడీపి నాయకులు తదితరులు పాలుగోన్నారు.

## తల్లి పాలే బిడ్డకు బలం : ఐసీడీఎస్ సూపర్వైజర్



**కొండాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని తూర్పు యర్రబల్లి పంచాయతీలోని చిన్నారుల తల్లులు గర్భవతులు అంగన్వాడి సిబ్బందితో కలసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు గర్భవతులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరి పాల్గొని మాట్లాడుతూ.. ఆగస్టు ఈ వారోత్సవాలను 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా జరుగుతాయని, బిడ్డకు తల్లిపాలు పట్టించాలని, అప్పుడు వచ్చేముర్రు పాలలో బలవర్ధకమైన న్యూట్రీషి యన్లు, ప్రొటీన్లు ఉంటాయన్నారు. అవి ఇప్పించడం వలన బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని, భవిష్యత్తులో ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సిహెచ్ సుజాత, డి.సరిత, డి.లక్ష్మీదేవి, కె.అంజమ్మ గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## అవ్వతాతలకు అండగా ఎన్టీఆర్ భరోసా పింఛన్



**కలువాయి, మేజర్‌న్యూస్ :** అవ్వ తాతల బోసి నవ్వులకు అండగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దారని మండల టీడీపీ నాయకులు చల్ల రఘురాం రెడ్డి పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన కలువాయి గ్రామంలోని పేదల పెన్షన్. నూతన పెన్షన్‌లను శుక్రవారం పంపిణీ చేశారు. కలువాయి మండల వ్యాప్తంగా 119 మందికి వితంతు నూతన పెన్షన్లు మంజూరు అయ్యేవిధంగా చూసి వాటిని లబ్ది దారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కలువాయి నీటి సంఘం అధ్యక్షులు చల్లా విజయ భాస్కర్ రెడ్డి, టీడీపీ నాయకులు. బుత్ ఇన్‌చార్జ్‌లు యూనిట్ ఇన్‌చార్జ్‌లు కార్యకర్తలు పాల్గొన్నారు.